శ్రీకృష్ణ ఆయుర్వేద ఔషధాలయము
మైడ్రాసు ఏలూరు.

ఆంధ్రపత్రిక.

316763

అంత- "CATTLE"
ఒంగోలు పశుప్రదర్శనములు
వస్తుప్రదర్శనములు
ది2-5-1947నుండి ది6-5-1947వరకు
ప్రదర్శనశాలలకై త్వరపడుడు.
కార్యదర్శి,
పశువుల సంత సంఘము, ఒంగోలు.

The Andhra Patrika, Madras, | Regd No. 1118. Vol. 33 No. 300 MONDAY 24th MARCH 1947 వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

మద్రాసు రాష్ట్ర కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం


రామస్వామి రెడ్డియార్,


బెజవాడ గోపాలరెడ్డి,


హెచ్. సీతారామరెడ్డి,

కల్లూరి చంద్రమౌళి,

ప్రస్తుతానికి ప్రధానితో సహా 8 మందే ఉంటానికి నిర్ణయం

గవర్నరుతో ఓమందూరు రామస్వామి రెడ్డియార్ గారి సంభాషణ

స్థిరమైన మంత్రివర్గ అవశ్యకత: గవర్నర్ సూచన

మద్రాసు, మార్చి 23: కాంగ్రెసు పక్షం కొత్తనాయకుడు శ్రీ ఓమందూరు రామస్వామి రెడ్డియార్ గారు ఉగాదినాడు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు గిండిలోని ప్రభుత్వభవనంలో గవర్నరు సర్ ఆర్చిబాల్డు నైగారిని కలుసుకొని తన మంత్రివర్గం పేర్లను సమర్పించారు. ప్రస్తుతం ప్రధానితోచేరి ఎనమండుగురే ఉంటారు. మిగతా వారిపేర్లు తరువాత తెలియజేస్తామని రామస్వామిరెడ్డియార్ గారు గవర్నరుగారికి తెలియజేసినారు.

ఈ రోజునే అపరాహ్నం 2 గంటలకు ఫోర్టుసెంటు జార్జిలో ఓమందూరు రామస్వామిరెడ్డియారు (ప్రధాని), డా॥ సుబ్బరాయన్, డా॥ రాజన్, యం. భక్తవత్సలం, కె. మాధవమీనన్, బెజవాడ గోపాలరెడ్డి, కల్లూరి చంద్రమౌళి, హెచ్. సీతారామరెడ్డి ఈ ఎనమండుగురు మంత్రులు ప్రమాణమును స్వీకరించారు.

ప్రకాశం మంత్రివర్గం రాజీనామాలు ఉత్తరక్షణం అమలులోకివచ్చినవి.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీగారు సపరివారంగా ఈ ఉదయం ఢిల్లీ వెళ్లిపోయారు. నిన్నను పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ తమ రాయబారం విఫలమైనదని ప్రకటించారు.

డాక్టర్ సుబ్బరాయన్,

డాక్టర్ టి. యస్. యస్. రాజన్,

యం. భక్తవత్సలం,


కె. మాధవమీనన్.

పాకిస్థాన్ ప్రాంతాల రాజ్యాంగ రచనకు లీగ్ ఉపక్రమించే సూచన

ఢిల్లీ ముస్లింలీగ్ వర్గాల అభిప్రాయం

లార్డ్ వేవెల్‌తో కేంద్రప్రభుత్వ ఆర్థికసచివుని మంతనం

న్యూఢిల్లీ, మార్చి 22: కేంద్రప్రభుత్వ ఆర్థికమంత్రి లియాకత్ అలీఖాన్‌గారు పాతవైస్రాయి లార్డు వేవెల్‌ను ఈ సాయంత్రం కలుసుకున్నారు. లియాకత్ అలీఖాన్‌గారి బడ్జెట్ ప్రతిపాదనల విషయంలో కేంద్రప్రభుత్వంలో ఏర్పడిన చిన్న ప్రతిష్టంభనను గురించి లార్డు వేవెల్ ఆదుర్దాపడుతున్న కారణంచేతనే ఇంటర్వ్యూ జరిగిందని ఢిల్లీ రాజకీయవర్గాల వారు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రతిష్టంభనను ఏవిధంగానైనా పరిష్కరించడం అవసరమనీ, దీన్ని పరిష్కరిస్తేనే గాని, తన తర్వాత వైస్రాయిగా వస్తున్న లార్డు మౌంట్‌బాటెన్ ఇతర ముఖ్యవ్యవహారాలకు, ప్రధాన సమస్యలను సులువుగా ఏదుర్కొనడానికి వీలుండదని లార్డు వేవెల్ అభిప్రాయమట.

లియాకత్ అలీఖాన్ గారు ప్రతిపాదించిన కొత్తపన్ను బిల్లుల విషయంలో ఈ రాత్రి పొద్దుపోయేవరకూ కాంగ్రెసు వారితో ఏవిధమైన రాజీకుదరలేదని తెలుస్తున్నది. నిన్నరాత్రి పరిస్థితులను బట్టి చూస్తే ఏవిధంగా రాజీకుదురుతుందేమో ననిపిస్తున్నది. లేవు ఎల్లుండి లోపల రాజీకుదరకపోతే, వ్యాపార లాభాల పన్ను బిల్లును కేంద్ర శాసన సభలో వోటు కు పెట్టవలసిన స్తుంది. ఇందువల్ల కేంద్ర ప్రభుత్వ కాంగ్రెసు మంత్రులు ఒకవిధంగా చిక్కులో పడిపోవలసి వస్తుంది. తమపార్టీ ప్రతినిధులు ప్రతిపాదించే సవరణలను విధిగా బలపరచవలసి వస్తుంది. కాంగ్రెసు పార్టీవారు సవరణలను ప్రతిపాదించడానికి తీర్మానైనారు.

లియాకత్ అలీఖాన్‌గారి బడ్జెటు ప్రతిపాదనలపై ఏర్పడిన ఘర్షణ భారతదేశ రాజకీయ సమస్య బహుముఖాలలో ఒకటి. దీన్ని పాతవైస్రాయి సమాధానపరిచి వుండకపోతే, అట్టి పరిష్కారబాధ్యత కొత్తవైస్రాయి-బహుశా ఆఖరువైస్రాయి కూడా నేమైనపడుతుంది. నాస్థానానికి ఈ కేంద్ర ప్రభుత్వ నిర్మాణం విషయంలో గా, దాన్ని యిబ్బందులలోనూ కాంగ్రెసు, ముస్లింలీగు మధ్య ఇబ్బందులు ఏర్పడివున్నవి. కేంద్ర ప్రభుత్వానికి స్వతంత్ర అధినివేశ ప్రతిపత్తి

(2 వ పేజీ చూడుడు)

యస్.యస్.యల్.సి పరీక్షలు ఏప్రిల్ 21

మద్రాసు, మార్చి 22: స్కూల్ ఫైనలు పునఃపరీక్షలు ఏప్రిల్ 21-వ తేదినుండీ ప్రారంభం అవుతుందని ప్రత్యేకోద్యోగి జి. యల్. లోచోగారు ప్రకటించారు.

ప్రశ్నపత్రాలు ఎలా బయల్పడిందీ అనే విషయమై సి. ఐ. డి. శాఖవారు విచారణ జరుపుతూఉన్నారు.

గవర్నర్‌తో ఓ. పి. రెడ్డియార్ సంభాషణ

శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డి గారు, నేడు 10½ గంటలకు గవర్నరుగారిని గిండిలో దర్శించి 8 గురు మంత్రులపేర్లను చాళాలుచేసిరి. 45 నిముసాలు గవర్నరుతో ప్రసంగించి బయటకు రాగానే పత్రికా విలేఖరులు ప్రశ్నించగా, మొత్తం మంత్రులెందరుండాలో యింకా నిశ్చయం కాలేదనియు, ప్రస్తుతానికి ఈక్రింది ఎనమండుగురు మంత్రులపేర్లనే చాళాలు చేసితి ననియు చెప్పిరి.

శ్రీ ఓ. రా. రెడ్డియార్—ప్రధాని.
డా॥ టి. ఎస్. ఎస్. రాజను,
డా॥ పి. సుబ్బరాయను,
ఎం. భక్తవత్సలం,
బి. గోపాలరెడ్డి,
హెచ్. సీతారామరెడ్డి,
కె. చంద్రమౌళి,
కె. మాధవమీనన్‌గార్లు.

(4 వ పేజీ చూడుడు)

వేవెల్ స్వదేశ ప్రయాణం

పటౌంట్ బాటెన్ దంపతులు సాగనంపారు

న్యూఢిల్లీ, మార్చి 23: ఈ ఉదయం 10-5 గంటలకు లార్డు వేవెల్, ఆయన సతి విమానంలో ఇంగ్లండుకు ప్రయాణమై వెళ్లారు. కొత్త వైస్రాయి లార్డు మౌంట్‌బాటెన్, ఆయన సతి పాత వైస్రాయి దంపతులను విమానాశ్రయంవరకూ వెళ్లి సాగనంపారు.

వేవెల్ దంపతులు ప్రయాణమై వెళ్ళడానికి పూర్వం సెక్రూరూ, పటేల్, లియాకత్ అలీఖాన్‌గారలు, ఇరవై సివిల్, మిలిటరీ ఉన్నతోద్యోగులు వైస్రాయి భవనానికి వెళ్లి వీడ్కోలు చెప్పారు. గౌరవార్థం భారతీయ సైనికులు ప్రదర్శించిన కవాతును వేవెల్ చూశాడు అంగరక్షకులు రాయల్ సాల్యూట్ చేసారు.

పాకిస్థాన్ దినోత్సవము

ముస్లిములు అందరూ ప్రశాంతముగా ఉండాలి

బొంబాయి, మార్చి 22: "పాకిస్థాన్ దినోత్సవ" సందర్భములో ముస్లీము అధ్యక్షుడు మహమ్మదాలీ జిన్నా సందేశము ఇస్తూ ఇప్పుడు భారతదేశము చాలా సంక్షోభావస్థలో ఉందనీ కేవలదినము శాంతిభద్రతకు భంగపాటు కలగకుండా ఉండేటందుకు ముస్లిములందరూ అత్యంత ప్రశాంతముగా అధికారులతో సహకారము చేయవలసిందని తెలియచేసినాడు.

"భారతదేశ ప్రస్తుత పరిస్థితులలో ముస్లిములు ఎవరున్నూ బహిరంగసభలు చేయకుండనీ, ఊరేగింపులుసాగించవద్దనీ నేను గట్టిగా చెపుతున్నాను. అయితే ప్రతి ముస్లీము మన్నూ స్త్రీలనూ పురుషులనూ కానీ ఎక్కడఉన్నప్పటికిన్నీ మన లక్ష్యము అయిన పాకిస్థాన్‌ను సంపాదించడానికి దృఢసంకల్పులు కావలెను. భారతదేశ రాజ్యాంగవిధానసమస్యా పరిష్కారానికి పాకిస్థాన్ స్థాపనయే రామబాణోపాయము. భారతదేశంలో ముస్లిములను ఒక్కటే ముస్లిముల ప్రాతినిధ్యము ఉన్న ఏకైకసంస్థ. అందువల్ల ముస్లిములు యావన్మందిన్నీ ముస్లీలీగు బావుటా కింద నిలవవలెను," అని జిన్నా సందేశములో చెప్పినాడు.

చైనా కమ్యూనిస్టులపై భారీ ఎత్తున దండయాత్ర సాగించుటకు నిర్ణయం

కుమింటాంగ్ కార్యవర్గ సమావేశంలో జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ ప్రకటన

నాన్‌కింగ్, మార్చి 21: చైనాప్రభుత్వనివేదనాంగ శాఖామంత్రి డా॥ వాంగ్ అనుసరిస్తున్న విదేశాంగరాజనీతిలో తనకు సంపూర్ణమైన విశ్వాసం ఉన్నదని, జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ యివ్వాళ కొమింటాంగ్ కేంద్రకార్యవర్గ సమావేశంలో ఉపన్యసిస్తూ "తెలియజేశాడు"అని విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తుంది. చాంగ్‌కైషేక్ దాదాపు 80 నిమిషముల పాటు ఉపన్యసించాడు.

చైనావ్యవహారాలలో పూర్తి ప్రతిష్టంభన సంభవించకూడదని, కమ్యూనిస్టులపైన సంపూర్ణమైన దండయాత్ర ప్రారంభించడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉందనీ, చాంగ్‌కైషేక్ సమావేశంలో ప్రకటించాడు.

యుద్ధనిర్వహణ వ్యయం

కమ్యూనిస్టులపై యుద్ధనిర్వహణకై, 3,81,000 కోట్ల డాలర్ల వ్యయం బడ్జెటులో కేటాయించబడినట్లు చైనా ప్రభుత్వం ప్రకటించింది. ఇది కేవలం కాగితమీద ప్రచురించబడిన అంకెలేనని, యుద్ధనిర్వహణకై వాస్తవంగా పెట్టవలసుచున్న ఖర్చు చాలా అధికంగానే ఉంటుందని చైనా కమ్యూనిస్టులు అభిప్రాయ పడుతున్నారు.

కమ్యూనిస్టుల వైఖరి

ప్రభుత్వసైన్యాలను ఓడించి తమ కనుకూలమైన రాజీమార్గములకు ప్రభుత్వం ఒప్పుకొనేటట్లు చేయగలమని కమ్యూనిస్టులు మనం ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉన్నారు. యుద్ధానికు ఉత్తరదిశగా పర్వతప్రాంత మధ్యంలో సెలకొల్పబడిన వారి రేడియో స్టేషన్ నుంచి మెంబజీ గ్రామ్ కాట్స్ ప్రచారం, మునుపటి వలెనే కమ్యూనిస్టుల మెండిపట్టుదలను ప్రదర్శిస్తోంది. ఉత్తరచైనాలోని ఆరు రాష్ట్రాలలో కమ్యూనిస్టు సైన్యాలసంఖ్య దాదాపు 50 లక్షలుంటుందని, ప్రభుత్వ సైన్యాలతో కమ్యూనిస్టుసైన్యాలుపూర్వం వలెనే ధీయానకంగా పోరాటం సాగిస్తున్నాయని తెలుస్తోంది. ప్రభుత్వసైన్యాలు ఫలానా గడువులోగా విజయాన్ని సాధిస్తామని కమ్యూనిస్టులు డాబుకొట్టడం

4 వ పేజీ చూడుడు

గాంధిజీ ఉపన్యసించవలెనని ప్రతినిధుల కోరిక

కలకత్తా, మార్చి 22: ఢిల్లీలో జరిగే అఖిల ఆసియా మహాసభలో "ప్రపంచ శాంతికి ఆసియాచేసిన సహాయము" అనే విషయమునుగురించి గాంధిజీ ప్రసంగించవలెనని బయలుదేరివచ్చిన ప్రతినిధులు లేనేకులు కోరియుండుటచే, దానికి ఆయన అంగీకరించేందుకుగాను ప్రయత్నములు జరుగుచున్నవి.

అఖిల ఆసియా మహాసభ

సరోజినీ నాయుడుగారి అధ్యక్షతను ప్రారంభం

పండిత్ నెహ్రూ ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, మార్చి 23: అఖిల ఆసియా మహాసభ ఈ రోజు సాయంత్రం 5.30 గంటలకు ఇచట కాన్‌స్టిట్యూషన్ గృహంలో శ్రీమతి సరోజినీనాయుడుగారి అధ్యక్షతను ప్రారంభమౌతుంది.

పండిత్ జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రారంభోపన్యాసం జరుపుతారు. 22 దేశాల నుండి ప్రతినిధులు వచ్చారు. ఒక్కొక్క రోజు సమావేశానికి ఒక్కొక్కదేశపు భాషా బాధవర్గ నాయకుడు అధ్యక్షతవహిస్తారు.

పంజాబ్ సరిహద్దున హజారా ప్రాంతాన సైనికదళాల ఏర్పాటు

లాహోరు, మార్చి 22: పంజాబు—పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రముల పోలిమేరలలో కొన్ని ప్రాంతముల కాపుదల నిమిత్తం సైనికదళములు ఏర్పాటుచేయబడినట్లు అధికారప్రకటన తెలుపుతున్నది.

పశ్చిమోత్తర రాష్ట్రంలోని హజారాజిల్లాలో పరిస్థితులు విషమించిన కారణంగా ఈ ఏర్పాట్లు చేయబడిన దని పంజాబ్ ప్రభుత్వం ప్రకటించినది.

దాన్ఘర్యాత్తిజిల్లాలోను పరిసరంగా ఇప్పటికి 2000 మంది మరణించారనీ, 1101 మంది గాయపడినారనీ తెలుస్తున్నది.

బక్కరాపర్తిండిజిల్లాలోనే దాదాపు ఒక చెయ్యిమంది మరణించారని అధికారవర్గాల ప్రకటించబడినది. గాయపడిన వారెందరో నిర్ధారణగా తేలలేదు.

లాహోరు జిల్లాలోని ప్రాంతంలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు పనిమనిషి అతని పిస్టల్‌ను తీసుకొని పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను కాల్చివేసినాడు. సబ్‌ఇన్‌స్పెక్టరు కాలికిగాయం తగిలింది. సాయుధపోలీసుభటులు ఈ పనిమనిషిని పట్టుకోవడానికి బాష్పవాయువు కూడా ప్రయోగింపవలసి వచ్చింది. అతడికి అతడు తనచేత ఉన్న పిస్టల్‌తో కాల్చుకొని చనిపోయినాడు. పోలీసుసబ్‌ఇన్‌స్పెక్టర్ కు ప్రమాదం లేదనే చెప్పవచ్చును.

తిరిగి అల్లరులు ప్రారంభంకాకుండా చూచేందుకు, ప్రజల్లో విశ్వాసం కలుగచేసేందుకు అధికారులు విపుల సన్నాహాలుచేసినారని డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు సర్ టోనీ అస్టిన్ రాయిటర్ విలేఖరితో అన్నారు. మతకల్లోలానికి సంబంధించిన కేసులను విచారించేందుకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేస్తారని ప్రభుత్వం నూతన్‌గా వివరిస్తారనీ కల్లోలిత ప్రాంతాల గ్రామాలపై ఉమ్మడికి జరిమానాలు విధించబడునని కోర్టు అన్నాడు.

కల్లోలాలు జరుగుతూ ఉండగా, తగిన చర్య తీసుకోనటువంటి పోలీసు ఉద్యోగుల విషయమై సమగ్రంగా విచారణ జరిపి ఆరోపణ ధృవపడితే వారికి చాలా కఠినమైన శిక్ష విధింపబడుతుందని కూడా ఈయన తెలియజేసినారు.

(3-వ పేజీ చూడుడు)

మూడేళ్లకోసారి కాంగ్రెస్ మహాసభ

'కాంస్టిట్యూషన్ కమిటీ' నిర్ణయాలు

మొత్తం కాంగ్రెస్‌సభ్యులను మూడుతరగతులుగా విభజన

లక్నో, మార్చి 22: 'కాంగ్రెస్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ' ఇక్కడ రెండు రోజులపాటు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి అధ్యక్షతకింద సమావేశమైంది. కాంగ్రెసు మహాసభ మామూలుగా మూడేళ్ళకొకసారి సమావేశం కావలెనని, కాంగ్రెసు కార్యవర్గంలో పదిహేనుమంది సభ్యులు వుండడానికి బదులు 21 మందివుండడం అవసరమనీ ఈ సమావేశం నిర్ణయించింది.

ఈ కమిటీవారు ఆమోదించిన తీర్మానాలలో అధికభాగం ఏకగ్రీవంగా ఆమోదించినవేనని సమ్మతంగా తెలుస్తున్నది. కొన్ని తీర్మానాలపై వోట్లు తీసుకోవలసి వచ్చింది. వీటన్నిటినీ కన్వీనర్ దివాకర్ గారు కమిటీ నిజేకలో పొందుపరుస్తారు. చివరకు కాంగ్రెసు కాన్‌స్టిట్యూషన్‌లో చేరుస్తారు.

'ఇండియన్ నేషనల్ కాంగ్రెసు'అనే పేరుతో ఏ కాంగ్రెసువాదీ ఏవిధమైన రాజకీయ పార్టీనీ నెలకొల్పకూడదు; అట్టిపార్టీలో చేరకూడదు అన్నది మరొక కాంగ్రెసు నిబంధనను తత్ఫలితంగా చేరారు.

కాంగ్రెసు కార్యవర్గం దృష్టిలో కాంగ్రెసు విధానాలకు, జాతీయ కార్యకలాపాలకు విరుద్ధమని తోచిన ఏ సంస్థకు చెందిన ఏ సభ్యుడిపైనప్పటికి ఎన్నిక ద్వారా ఏర్పడే ఏ కాంగ్రెసు కమిటీలోకి తీసుకోకూడదు.

కాంగ్రెసు సభ్యులలో మూడురకాల వారుంటారు; (1) సభ్యులు (2) 'క్వాలిఫైడ్' సభ్యులు (3) 'యాక్టివ్' సభ్యులు' సాధారణ సభ్యులు ప్రైమరీ సభ్యులన్న మాట. వీరు కాంగ్రెసు సిద్ధాంతాలకు సమ్మతిస్తున్న ప్రమాణపత్రంపై సంతకాలు చేయాలి. మూడుసంవత్సరాలకు కలిసి ఒకేసారి ఒక రూపాయిచందాను చెల్లించాలి. ప్రైమరీ కాంగ్రెసు కమిటీలను ఎన్నుకోడానికి ఈ రకం సభ్యులకు అధికారం వున్నది. 'క్వాలిఫైడ్' సభ్యులు విధిగా ఖద్దరు ధరించేవారే అయివుండాలి. అస్పృశ్యతా నివారణాన్ని పాటించాలి; విదేశవస్త్రవ్యాపారం గాని, మత్తు పానీయాల వ్యాపారాన్ని గాని చేసేవారై వుండకూడదు. మత్తుపానీయాలను పుచ్చుకునేవారై వుండకూడదు. ఇక పోతే మూడవరకం సభ్యులు: వీరు నిత్యమూ నాల్గు గంటలసేపైనా కాంగ్రెసు నిర్మాణకార్యక్రమాన్ని అనుసరించవలెను," అని జిన్నా సందేశములో

(2 వ పేజీ చూడుడు)

గాంధీ పోప్ బాయిడ్ నోబెల్ శాంతి బహుమానానికిపచ్చిన పేర్లు

స్టాక్‌హోం, మార్చి 22: నోబెల్ బహుమాన స్థాపక సంఘంవారు ఈ కింది ప్రకటన చేస్తున్నారు. ఇప్పటివరకునోబెల్ బహుమానం 8680 పౌనులు మాత్రమే ఇస్తున్నాము. ఇకమీద ఈమొత్తాన్ని 10,536 పౌనుల వరకూ పెంచడమవుతున్నది. 1947 శాంతి బహుమానానికి మిగతా పేర్లతో పాటు పోప్, మహాత్మాగాంధీ, సర్ జాన్. బాయిడ్ గార్డ్ పేర్లను గూడా సూచించారు. వచ్చే నవంబరు నెలలో ఈ శాంతి బహుమానం ఎవరికి ఇచ్చేది నిర్ణయిస్తారు.

చెన్నపురి, మార్చి 22: 1942 రాజకీయాందోళనలో పాల్గొన్నందువల్ల న్యాయవాదులపై విధింపబడిన నిర్బంధాలను తొలగిస్తూ మద్రాసుప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఇట్టినిర్బంధాలను తొలగించడానికి ఇండియన్ బార్ కౌన్సిల్స్ ఆక్టు(1926), లీగల్ ప్రాక్టిషనర్స్ ఆక్టు (1879) లకు సవరణలు ప్రవేశపెట్టబడతాయి. పైచట్టాల కింద 1942 రాజకీయాందోళనలో పాల్గొన్నకొందరు న్యాయవాదులపై పెట్టిన కోర్టు శిక్షలు తీసుకుని కొందరి పట్టాలను రద్దుపరిచింది. ఈచర్యలను రద్దుపరుస్తూ మద్రాసు ప్రభుత్వం సవరణలు చేస్తున్నది.

టెండరు

ఏలూరు మునిసిపాలిటీ

స్వీపరీ సామానులు 47-48 సంవత్సరం పర్యంతం చేయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు దినవ సంతకముదారుకు 28-3-47 సా. 4 గం. లలోగా చేరవలెను. హాజరైన టెండరుదారుల యెదుట 28-3-47 సా. 4-30 గం. లకు టెండర్లు తెరవబడును. ఏలూరు మునిసిపల్ ఆఫీసులో రు 2/- లు చెల్లించి దరఖాస్తు చేసినయెడల, టెండరు షరతులు, కావలసిన సామానులజాబితా, ఆఫీసులో యివ్వబడును.

మునిసిపల్ ఆఫీసు, ఏలూరు. తి 17-3-47 | వి. సూర్యనారాయణరావు, కమీషనర్.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

టీ సప్లై చేయుటకు టెండరు

1947 మే, జూన్ మాసములలో 1,09,200 పౌన్లు టీ సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలుచేసి, పరుపుమీద "GS/OR/52/266 అని వ్రాసి పంపవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములలో సంపవలెను. మద్రాసు, పార్కు టౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద కాపీకి రు 1/- వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మణీఆర్డర్లు, పోస్టల్ ఆర్డర్లు యావత్తు రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియర్ అడ్రసుకు పంపవలెను.

టెండరు ఫారములకుగాను చెల్లించిన ఖరీదుకు పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే ఆఫీసియల్ రసీదును చూపించి, దినవ సంతకముదారుని ఆఫీసులో టెండరుఫారము, దానికు సప్లయి సంబంధించిన షరతులు నిబంధనలు పొందవచ్చును. టెండరు ఫారము ఒకరికి మరొకరికి మార్చుకొనగూడదు. టెండరుఫారము ఖరీదు వాపసు చేయబడదు.

వ్యక్తిచేసిన టెండర్లను తీసుకొను ఆఖరు తేదీ 11-4-47 సాయంత్రము 3 గంటలు.

Madras 20-3-47 | Dy. GENERAL MANAGER, (Grain Shops)

పంచదార

పంచదారకు బదులుగా "సుగ్గైన్ టాబ్‌లెట్స్" వాడండి. ఒకబిళ్ల ఒక గిన్నెడు ఏ పానీయమునైనను తీపి పరచును. పెయ్యి బిళ్ల ల సీసా రు 8/-లు. పోస్టేజి, బ్యాంకింగు ఉచితము. జాబులు యింగ్లీషులో వ్రాయబడెను.

The Red Star Chemical Works
Manufacturers of SodaWater essences, Face Powder etc,
63, Princess Street, Bombay 2.

నరసినపెండ్రుకలు పోగొట్టుకొనండి
(గవర్నమెంటు రిజిష్టర్డు)

రంగుతో కాదు. మా ఆయుర్వేదీయ పరిమళ తైలము మీ తెల్లజుట్టును, స్వాభావికమైన నల్లదనముగలదిగా జేసి, మరల నెన్నటికి తెల్లపడకుండచేయును. పెదడు దౌర్బల్యమును చికాకు, తలనొప్పి-మున్నగువానిని కుదుర్చును. దృష్టి పాటవమును పెంపొందించును. నమ్మకము లేనిచో, మీ సొమ్ము వాపసు చేయుటకు పూచీ కొద్దిగా నెరసినచో వెల రు 2-8-0. ఇంకను యెక్కువగా నెరిస్తే 3-8-0, అంత నెరిస్తే 5-0-0.

Din Rakshak Aushdhalaya
P. O. Katri Sarai (Gaya)

కుష్ఠు బొల్లి

సుఖరోగాదులకు చూపద్ద గ్యారంటీ చికిత్సపొందుడు వివరములకు: డా॥ సుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం, తూర్పుగోదావరి (Via)తణుకు. M. S. M.

హరిజనాభ్యుదయ కార్యక్రమం

మద్రాసుప్రభుత్వ వివరణ

చెన్నపురి, మార్చి 22: హరిజనాభ్యుదయ నిమిత్తం ప్రత్యేకింపబడిన కోటి రూపాయల ధనాన్ని మద్రాసుప్రభుత్వం ఏవిధంగా ఖర్చుపెట్టేదీ ఒక ప్రకటనలో శ్రీ ప్రకాశంపంతులుగారు విశదీకరించారు. కులాచార వివక్షతలేకుండా సర్వకులాల వారు ఎలా నివసించాలో తాత్కాలిక పూర్వకంగా చూపడానికి ఆదర్శ గ్రామాలను స్థాపించడం ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశమని, విభిన్న మతాచారాలుగలమనుష్యులలో అన్యమతస్థుల పట్లను భిన్నాభిప్రాయాలు అవాంతరాలుగల వారిపట్లను సహనం చూపుతూ సంఘీభావంతో ఉండటాన్ని పౌరులు అలవరచుకోవాలి. బహుభారతదేశాన్ని అందమూ గురైరగాలి.

తమజీవితాన్ని సుఖప్రదం చేసుకుని అన్యులను సుఖంగా బతకనివ్వడం నేర్చుకోవాలి. ఆదర్శప్రాయమైన గ్రామాలను చూచి అన్ని గ్రామాలవారూ సమరసజీవనాన్ని అలవరచుకోగలరు. ఇతఃపూర్వం హీనంగా జీవితాన్ని పళ్ళిబుచ్చుచూ సైతికంగా పతనం పొందినవారు ఈ ఆదర్శ గ్రామాలను చూచి ఆత్మోన్నతికి పాటుపడగలరు. ప్రభుత్వపు ఫిర్కా కార్యక్రమాలవల్ల ఇట్టి సదవకాశం లభిస్తుంది. గ్రామీణులు నూతన వలస విధానాన్ని అనుకరించగలరు.

కాబట్టి ఈ ఫిర్కాలలో దొరికినంత మనకు భూములను సేకరించి ఒక్కొక్క ఫిర్కాలో కనీసం ఒక్కొక్క వలస స్థాపించబడాలని నేను నిర్ణయించాను. ప్రతి వలసలోనూ సర్వమతాలవారు సర్వకులాలవారూ కలిసి కనీసం నూరు గృహాలైనా వుండాలి. అంటే మొత్తం 34 ఫిర్కాలలోనూ 34 గృహాలు నిర్మించబడతాయి. ఎకరానికి 15 ఇళ్లు చొప్పున నిర్మిస్తే, అంటే అయిదేసి సెంట్లు ఒక్కొక్క గృహానికి వదిలి మిగతా భూమిని ఉమ్మడిగా అన్నికులాల వారూ పోల్దుగానో మరొకవిధంగానో వాడుకుంటే మొత్తం 230 ఎకరాల భూమిని సేకరించవలసి ఉంటుంది. ఇందులో సగంభూమిని ఉచితంగా గ్రామస్థులను వాడుకోనిస్తే మిగతా భూమికి ఎకరం రు 1,000 చొప్పున రు 1,15,000 ఖర్చవుతుంది.

ఈ 34 ఫిర్కాలలోనూ 858 గ్రామాలు 17 బస్తీలు ఉన్నాయి. వీనిలో హరిజనేతరులు నివసిస్తున్న ప్రదేశాలలో గ్రామానికి పదేసి ఇళ్ళచొప్పున కట్టియిచ్చి హరిజనుల నివాసానికిస్తే అదనంగా 285 ఎకరాలను కొనవలసిఉంటుంది. దీనికిలెలో సగంకట్టితే రు 4,27,500 ఖర్చవుతుంది.

ఈ రెండు కార్యక్రమాల వల్లనూ 11,980 గృహాలు నిర్మించబడతాయి. గృహానికి రు 500 చొప్పున అంచనావేస్తే, కొన్నిగృహాలకు నష్టపరిహారం రూపేణా ఇవ్వవలసిన దానితో కలిసి మొత్తం రు 70,00,000 అవుతుంది. వీనికి రోడ్లు బావులు మొదలైన వాని నిర్మాణంనిమిత్తం రు 4,50,000 అవుతుంది. మిగతా 17 బస్తీలలోనూ హరిజనుల వసతినిమిత్తం గృహాలను నిర్మించడానికి స్థానిక సంస్థలకు ప్రోత్సాహం ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం సగం ఖర్చు, భారత కేంద్రప్రభుత్వం సగంఖర్చు భరించగా బస్తీకి 50 ఇళ్ళచొప్పున అంచనావేస్తే మొత్తం రు 4,25,000 ఖర్చవుతుంది.

ఈ ఖర్చులు పోగా ఇంక 25 లక్షల రూపాయలు మిగులుతుంది. పారంపర్యాభిమానిత్వంలో ఉన్న హరిజనుల దైన్యాన్ని పోగొట్టడం హరిజనాభ్యుదయానికి ప్రాతిపదిక. నేటి యువజనులే భవిష్యత్కాలంలో నాయకులు కావలసి. అందువల్ల ఇప్పటిదైన్యాన్ని తొలగించడానికి తగిన విద్యను వారికివ్వాలి.

అందువల్ల విద్యాలయాలకు అనుబంధంగా వుంటున్న విద్యార్థివసతులలో ఇతరకులాలవారి ఇరుసుపొరుగుల హరిజన విద్యార్థివసతి తీసుకోవాలి. అందువల్ల వారికివ్వబడుతున్న ధన సహాయం చాలకపోతే ఈ నిధినుంచి వారికి కావలసిన ధనాన్ని భర్తీచెయ్యాలి. ఈ కార్యాల నిమిత్తం 8 లక్షల రూపాయలు అవసరం కావచ్చును. ఇతర విద్యార్థులతో సమానంగా హరిజన బాల బాలికలు విద్యను పొందువారితో పోటీచెయ్యడానికి సమర్థులు కాగలందుకు వారికి ప్రత్యేక బోధనాలయాలు ఏర్పరచాలి. ఆరంభంలో చెన్నపురిలో ఒకటి స్థాపించి, ఇది జయప్రదంగా ఉంటే రాష్ట్రేతర భాగంలో ఒకటి దక్షిణభాగంలో ఒకటి స్థాపించాలి. చెన్నపురిలో నూరుగురు హరిజన విద్యార్థులను బోధనాలయంలో ఆరుమాసాల శిక్షణ నిచ్చే నిమిత్తం ఒకలక్ష రూపాయలు ఖర్చుపెట్టాలి.

పారిశ్రామికాది విద్యలలో హరిజనులను ప్రస్తుతం చాలినన్ని సౌకర్యాలులేవు. ప్రభుత్వశాఖలు నిర్మాణించిన సంస్థలతో నిమిత్తంలేకుండా హరిజన విద్యార్థులకు ప్రోత్సాహమిచ్చే విద్యాలయాలను ఆదరించాలి. శాసనసభ్యులు ఈ తరగతి కిందికే వస్తారు.

ఏ ప్రాంతంలోనైతే ఐదువందలమంది సాధారణసభ్యులు, 'క్వాలిఫైడ్' సభ్యులు వుంటారో, అట్టి ప్రాంతంనుంచి కాంగ్రెసుకు ప్రతిలక్ష ప్రజలకు ఒక ప్రతినిధి చొప్పున ఎన్నుకోవచ్చు. ఏఒక నియోజక వర్గంలోనూ ఐదు లక్షలమంది ప్రజలకుమించి వుండకుండా కాంగ్రెసు చూస్తుంది.

సంస్థాన ప్రజామండలి సమావేశం తరఫున ఏ. ఐ. సి. సి. కి 30 మంది ప్రతినిధులను పంపవచ్చు. సంస్థాన ప్రజామండలి కాంగ్రెసుకు అనుబంధ సంస్థగా పని చేస్తుంది. ఈ 30 మంది సభ్యులు ఆయారాష్ట్ర కాంగ్రెసుకమిటీలలో ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉంటారు. రకుతేమ జూరిస్‌డిక్షన్‌లోవున్న సంస్థానాలలో నుంచి రాష్ట్ర కాంగ్రెసు కమిటీలకు మొత్తం సభ్యుల సంఖ్యలో ఐదో వంతుకు మించకుండా సంస్థాన ప్రతినిధులను కో-ఆప్టు చేసుకోవచ్చు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలోను ఏ. ఐ. సి. సి. సమావేశంలోనూ నచ్చలమీంయాస్థానంలోనే జరపవలసి వుంటుంది. మీంయాస్థానీ, నాగరి, పర్షియన్, భాషలలో కిరీర్టు చేస్తారు.

భారతదేశము ఒక్కజాతి

భారతీయులందరూ ఒక్క సంఘమువారు

సర్ యస్. రాధాకృష్ణన్ ఉపన్యాసము

న్యూ ఢిల్లీ, మార్చి 22: "మానవుడు చేసిన ఆయావస్తువులను ఉపయోగించుకోడమే కాదు: ఆయా కాయకష్టము చేయడమే కాదు. ఆయా పయిర్లను సాగుచేయడమే కాదు, ఒక ఆధ్యంతర జీవితాన్ని అనుభవించడమే మానవుడి పరమావధి. ఆ పరమావధినే మానవత్వము అని అంటున్నారు. అటువంటి సందర్భములో మానవుడు రాజకీయాధికారముకోసము ఆ మానవత్వానికే విఘాతము కలిగించేట్లయితే జగత్సౌభ్రాతను ధ్వంసము చేయడమే అవుతుంది" అని సర్ యస్. రాధాకృష్ణన్, ఢిల్లీ "లేడీ ఇర్విన్ కాలేజీ కాన్వకేషన్"లో ఉపన్యసిస్తూ చెప్పినాడు. శ్రీమతి రుక్మిణీదేవీమాంజీ అధ్యక్షత వహించింది.

రాధాకృష్ణన్, ఉపన్యాసంలో ఇంకా ఈ విధముగా చెప్పినాడు:

"భారతదేశములో చాలా మార్పులు జరగబోతూఉన్నవి. ప్రస్తుతము రాజకీయ విప్లవము సాగుతూఉంది. అయితే నూటికి యనభై అయిదుమంది నిరక్షరులుగా ఉన్నారు. ఈ స్థితిలో ఈ రాజకీయ పరివర్తనమువల్ల ప్రయోజనము ఏమయినా ఉన్నదా అనేది ప్రశ్న. ఈ విప్లవము సాంఘికాత్మకవిప్లవముగా మారడానికి ఎంతో పని జరగవలసిఉంది. దౌర్జన్యంతో రక్తపాతముతో విప్లవము సాగవలసిన అవసరము లేదు. సమర్థులుఅయిన స్త్రీ పురుషులు ప్రశాంతముగా మహావిప్లవాన్ని తీసుకొని రాగలరు. ఆ విప్లవము ఎదుట కమ్యూనిస్టు విప్లవముకూడా సరిసమానము అయినదిగా తోచదు. ప్రపంచములో భారతదేశము అగ్రస్థానము వహించడానికి భారతీయుల సాంఘిక అనైక్యము పెద్ద అంతరాయముగా ఉంది. అంతఃకలహము కన్నా మరొక దురవస్థ ఏ జాతికి నీ ఉండదు.

ఇందుకు నేటి విద్యావిధానము దోహదము చేస్తున్నది. ఈ విద్యాపద్ధతివల్ల పరస్పర ద్వేషమూ అనుమానమూ వృద్ధిఅవుతూ ఉన్నవి. ఈ సందర్భములో మీ విద్యాసంస్థ వంటిసంస్థ భారతదేశము అంతా ఒక్క జాతిఅనీ భారతీయులందరునూ ఒక్క సంఘమువారు అనిన్నీ విద్యార్థినులకు బోధించి ఆ బోధన విశ్వసించేటట్లు చేయకలిగితే ఈ విషమావస్థలో ఈదేశానికి మహోపకారము చేసినది అవుతుంది."

శ్రీమతి సరోజినీనాయుడు రాజకుమారి అమృతకౌర్ కళాశాలకు ధనము కావలెనని విజ్ఞాపనము చేసినారు.

గ్రామ ప్రజాసంఘ ద్వితీయ వార్షికోత్సవం

గ్రామాలు అభివృద్ధికావలెను

డాక్టర్ రాజేంద్రప్రసాద్ యన్. జి. రంగాల ఉపన్యాసాలు

న్యూ ఢిల్లీ, మార్చి 22: గ్రామ ప్రజాసంఘ ఫెడరేషన్ వారి రెండవ వార్షికోత్సవ సమావేశములో ఆరంభోపన్యాసము చేస్తూ డాక్టరు రాజేంద్రప్రసాదు ఆయా గ్రామ ప్రజలందరున్నూ బలవంతులు కావలెననీ వారు అందరున్నూ ఒకసంస్థగా ఏర్పడవలెననీ చెప్పినాడు. "ఈ సంస్థ పరిఅయిన పద్ధతులలో పని చేస్తూఉంది. ఇప్పుడు గ్రామీణులందరున్నూ పట్టణాల మీదపడి ఎగబడుతున్నారు. ఇది విచారణీయమయిన విషయము. ఈ సంస్థ కేవలముగా పట్లెటూళ్ళకోసమే పాటుపడవలెను. పట్లెటూళ్ల వారిసంక్షేమగానే ఉండవలెను. కాని దేశాన్ని అంతటినీ ఒక మహానగరము చేయడానికి పూనుకోరాదు. పట్టణములో ప్రతివారున్నూ ప్రతిదానికీ ఇతరులమీద ఆధారపడవలసి ఉంటుంది. అందులో మహానగరము విషయము చెప్పవలసిన పనేలేదు. గ్రామములలో అట్లా కాదు. స్వశక్తిమీద ఆధారపడడము ఉంటుంది. మహానగరములలో మాదిరిగా నీతి సరళరా విషయములో కానీ ఎలెక్ట్రిసిటి విషయములో కానీ రైలుబండ్ల విషయములో కానీ సమ్మెజరిగితే గ్రామాలలో బాధపడవలసిన అవసరము ఉండదు. అందువల్ల ఈ సంస్థకేంద్రీకరణము కోసము పనిచేయవలెనని ఆశపడుతున్నాను."

ఈ విధముగా డాక్టరు రాజేంద్రప్రసాద్ ఉపన్యసించిన తరువాత ఆచార్య యన్. జి. రంగా అధ్యక్షతోపన్యాసములో ఈవిధముగా చెప్పినారు.

"భారతదేశములో వ్యవసాయము ఉండవలసినంత బాగా ఉండడము లేదు. రైతులు అత్యంత సామర్థ్యముతో వ్యవసాయము సాగించవలసి ఉంది. వ్యవసాయము గిట్టుబాటు కావలెనన్నట్లయితే రైతులు విద్యావంతులు కావలెను. వ్యవసాయశాస్త్రములో సుశిక్షితులు కావలెను. అట్లా అయినట్లయితే పరిశ్రమలున్నూ వాణిజ్యమున్నూ ఎంతగిట్టుబాటుగా ఉంటూఉన్నవో వ్యవసాయమున్నూ అంత గిట్టుబాటు అవుతుంది. ఈ సందర్భములో ప్రభుత్వము వారు ముందుగా సాగుచేసే ఆయాపదార్థాలధరలు హెచ్చుతగ్గులులేకుండా నిలుకుగా ఉండేట్లుచేయగలిగి నిర్ణయించవలెను. వ్యాపారవస్తువుల ధరలకున్నూ సాగుఅయ్యే వస్తువుల ధరలకున్నూ ఒకక్రమము ఉండవలెను. రైతురుణగ్రస్తుడుగా ఉన్నాడు. పూర్వమే కాదు. ఇప్పుడున్నూ రైతులు రుణాలపాలయ్యే ఉన్నారు. అందుకు వారికి సహకారసంఘాలను ఏర్పాటుచేసి వారిరుణగ్రస్తతను తొలగించవలెను. రైతులకు అప్పులవాండ్ల బాధలేకుండా చేయవలెను. ఇంతేకాదు. పయిర్ల భీమాను పశువులభీమాను ప్రభుత్వము తలపెట్టవలెను. ఈవిధముగా చేయడమువల్ల పంటలు కాలమానమువల్ల నష్టము అయిపోయినా పశువులకు రోగాలువచ్చి నష్టము అయిపోయినా రైతునష్టపడకుండా ఉండడానికి వీలు అవుతుంది. గ్రామాలకు అగ్నిసంబంధము అయిన భీమాకూడా అవసరము. ఒక్క వ్యవసాయమే కాకుండా యితర కుటీర పరిశ్రమలను కూడా సహకార సంఘాల ద్వారా ప్రోత్సహించి భారీఎత్తున సాగే పరిశ్రమలవల్ల కుటీరపరిశ్రమలు జబ్బుతినకుండా చూడవలెను."

మద్రాసు కార్మిక వివాదచట్టం

గవర్నర్ జనరల్ నిరాకరణ

చెన్నపురి, మార్చి 22: గత సెప్టెంబరులో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదించిన కార్మిక వివాదచట్టాన్ని గవర్నర్ జనరల్ నిరాకరించారు.

యుద్ధానికి పూర్వం 1929 చట్టం కింద కార్మికవివాదాలను ప్రభుత్వం పరిష్కరించేది. అయితే అప్పుడు మధ్యవర్తులని నియమించి వారిని నిర్ణయాలను నిర్వహించవలసిన బాధ్యత ఎవరిపైనా ఉండేదికాదు. యుద్ధకాలంలో డిఫెన్సు చట్టం 81 ఏ. కింద మధ్యవర్తులనిర్ణయాలను నిర్వహించే బాధ్యతను ఉభయపక్షాలపైనా పెట్టారు. దీనివల్ల తగవులు తృప్తికరంగా పరిష్కారమవుతున్నవి. కాని డిఫెన్సు చట్టం 1946 అక్టోబరులో నష్టమయినందువల్ల మద్రాసు ప్రభుత్వం అదేమాత్రాలననుసరించి ఒక శాసనాన్ని గత సెప్టెంబరులో తెచ్చింది. ఈ శాసనాన్ని శాసనసభలు ఆమోదించినవి. కాని ఈ చట్టం 1929 చట్టానికి విరుద్ధంగా ఉండడంవల్ల గవర్నర్ జనరల్ ఆమోదాన్ని పొందాలని మద్రాసు గవర్నరు అభిప్రాయపడ్డారు.

1946 సెప్టెంబరు 25 వ తేదీని డిఫెన్సు చట్టంలోని 81 వివరణాన్ని అమలుపరుస్తూ గవర్నర్ జనరల్ ఒక ఉత్తరువు చేశారు. అందువల్ల కేంద్రప్రభుత్వమే బట్టి శాసనాన్ని అమలుపరచగల అధికారులనే ఉద్దేశంతో పై ఉత్తరువును జారీచేసి గవర్నర్ జనరల్ మద్రాసురాష్ట్ర శాసనాన్ని నిరాకరించారు.

ఆర్థికసభ్యునిమంతనం

(1 వ పేజీ తరువాయి)

వుండడం అవసరమనీ, అందులో పాల్గొనే సభ్యులు సమష్టి బాధ్యతతో పరిపాలనా వ్యవహారాలను నడపవలెననీ కాంగ్రెసు వారి వాదన. ముస్లింలీగువారు ప్రభుత్వం పాతఇండియా ప్రభుత్వచట్టాన్ని అనుసరించి ఏర్పడిందే కాబట్టి, దీనిది కార్యవర్గ స్థాయిమాత్రమే నంటున్నారు.

ఏది ఎలాగైనప్పటికీ కాంగ్రెస్, ముస్లింలీగుల వివాదం పరిష్కారం కాకపోయినట్లయితే కొత్త వైస్రాయి లార్డు మౌంట్ బాటెన్, కేంద్ర ప్రభుత్వాన్ని పునర్నిర్మించవలసిన అగత్యం ఏర్పడినా ఏర్పడవచ్చునని రాజకీయ వర్గాలవారు అనుకుంటున్నారు. భారతదేశ పరిపాలనాధికారాన్ని పర్యవసానంగా భారతీయుల హస్తగతం చేయడానికి మౌంట్ బాటెన్ ఈపునర్నిర్మాణంద్వారా వివిధ విభేదాలను పరిష్కరించి స్పష్టమైన దారికొకదాన్ని తొక్కవచ్చు. అధికార దత్తత విషయంలో కొత్త వైస్రాయి కావలసిన అధికారాలన్ని తీసుకొనే మన దేశానికి వస్తున్నాడు.

ఇప్పుడు ముఖ్యంగా కావలసింది కేంద్ర ప్రభుత్వ పునర్నిర్మాణముకంటే, అది ఏ విధంగా పనిచేస్తే నిర్విఘ్నజాతీయ విధానాలను సవ్యంగా, సహకారభావంతో నిర్వహించగలుగుతుందన్నదే. వీటిని సవ్యంగా నిర్వహించడానికి తగిన శక్తి సామర్థ్యాలు, దార్ఢ్యతవుండడం అవసరం. వచ్చే రెండుమూడువారాలలోనూ ఈవిషయాలన్నిటిపైనా కొత్తవైస్రాయి మౌంట్‌బాటెన్ కేంద్రప్రభుత్వ మంత్రులతో సమాలోచనలు జరుపుతాడు. భారత రాజ్యాంగపరిషత్తు సమావేశాన్ని ఏప్రిల్ మాసాంతానికి వాయిదా వేసివున్నారు కాబట్టి, ఈ సమస్యలను ఈలోపుగానే చర్చించి పరిష్కరించడం చాలాఅవసరం.

మార్చినెల ఆఖరువారంలో లీగ్ అధ్యక్షుడు జిన్నా ఢిల్లీకి వస్తున్నాడు. లీగ్ వర్గాలవారు వీరి రాకకోసం నిరీక్షిస్తున్నారు. లీగ్ వైఖరి ఏమైనా మారేదీ లేందీ జిన్నాగారు ఇక్కడికివచ్చి జరపవలసిన సమాలోచనలు, సమావేశాలు జరిపితేనే గాని వ్యక్తంకాదు. కేంద్రప్రభుత్వానికి అదనంగా ఏఅధికారాలను ఇవ్వడానికి ప్రయత్నించినా ముస్లింలీగు ప్రతిఘటించి తీరుతుందని ఒక ప్రముఖ లీగ్ ప్రతినిధి అంటున్నాడు. ఈవిధంగా అదనపు అధికారాలను ఇవ్వడం ప్రధానమైన రాజ్యాంగ సమస్యకు పెద్ద ప్రతిబంధకమవుతుందట. ప్రధాని రాజ్యాంగ సమస్యా పరిష్కారాన్ని మెజార్టీతో వున్న ప్రభుత్వానికి వదలివేయడానికి వీల్లేదని ఈ లీగ్ ప్రతినిధి తన అభిప్రాయాన్ని సమర్థించుకుంటున్నాడు. ప్రస్తుతం పనిచేస్తున్న తాత్కాలిక కేంద్రప్రభుత్వ విధానం కారణంగా లీగ్ వైఖరి మరి మొండితేలిందనీ, కేంద్రపరిపాలన వ్యవహారాలలో కాంగ్రెస్ లీగుల సహకారం అసంభవమనీ లీగువారు సూచిస్తున్నారు.

ముస్లింలీగు కార్యవర్గం ఈ నెలాఖరులోపుగానే ఢిల్లీలో సమావేశమవుతుంది. పాకిస్థాన్ ప్రాంతాలలో పరిపాలనాధికారాన్ని బ్రిటిషుప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకే అప్పగించడం అవసరమని లీగు సభ్యులు తమ కార్యవర్గ సమావేశంలో కోరుతారని వినవస్తున్నది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వాన్నికూడా తదనుగుణంగా విభజించవలసిందిగా కోరవచ్చునని ఒక లీగ్ సభ్యుడు అంటున్నాడు.

ఈ అవకాశాన్ని వినియోగించుకొని పాకిస్థాన్ ప్రాంతాలకు కొత్త రాజ్యాంగాలను తయారుచేయడానికికూడా ముస్లింలీగు ఉపక్రమిస్తుందని తెలుస్తున్నది.

కాంగ్రెస్ నిబంధనావళి

[1 వ పేజీ తరువాయి]

రించాలి. శాసనసభ్యులు ఈ తరగతి కిందికే వస్తారు.

ఏ ప్రాంతంలోనైతే ఐదువందలమంది సాధారణసభ్యులు, 'క్వాలిఫైడ్' సభ్యులు వుంటారో, అట్టి ప్రాంతంనుంచి కాంగ్రెసుకు ప్రతిలక్ష ప్రజలకు ఒక ప్రతినిధి చొప్పున ఎన్నుకోవచ్చు. ఏఒక నియోజక వర్గంలోనూ ఐదు లక్షలమంది ప్రజలకుమించి వుండకుండా కాంగ్రెసు చూస్తుంది.

సంస్థాన ప్రజామండలి సమావేశం తరఫున ఏ. ఐ. సి. సి. కి 30 మంది ప్రతినిధులను పంపవచ్చు. సంస్థాన ప్రజామండలి కాంగ్రెసుకు అనుబంధ సంస్థగా పని చేస్తుంది. ఈ 30 మంది సభ్యులు ఆయారాష్ట్ర కాంగ్రెసుకమిటీలలో ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉంటారు. రకుతేమ జూరిస్‌డిక్షన్‌లోవున్న సంస్థానాలలో నుంచి రాష్ట్ర కాంగ్రెసు కమిటీలకు మొత్తం సభ్యుల సంఖ్యలో ఐదో వంతుకు మించకుండా సంస్థాన ప్రతినిధులను కో-ఆప్టు చేసుకోవచ్చు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలోను ఏ. ఐ. సి. సి. సమావేశంలోనూ నచ్చలమీంయాస్థానంలోనే జరపవలసి వుంటుంది. మీంయాస్థానీ, నాగరి, పర్షియన్, భాషలలో కిరీర్టు చేస్తారు.

ఇండియా మంత్రి ఉద్యోగముల ముగింపు

లండను, మార్చి 22: భారతదేశములోని ఇండియామంత్రి ఉద్యోగులకు సంబంధించిన సమస్యనుగురించి, బ్రిటిషు ప్రభుత్వముతో సంప్రతించి నిర్ణయించుట, నూతన రాజప్రతినిధి మౌంట్‌బాటన్ ఎదుర్కొనవలసిన ప్రథమ ప్రధాన విషయములలో ఒకటి. ఈఉద్యోగుల ముగింపుకు ఒకతేదీ నిర్ణయించి సాధ్యమైనంతవరలో ఆ సంగతిని పార్లమెంటులో తెలియచేయవచ్చునని, ఇది కొద్దివారాల కన్న ఎక్కువకాలం పట్టదని రాయిటరు రాజకీయవిలేఖరి తెలుపుచున్నాడు. ఈ తేదీ వచ్చే సం॥ జూనుకు ముందుగానే ఉంటుందని విషయములు తెలిసిన వర్గాలవారనుచున్నారు. అయితే దీనికి జూనుకు మధ్య ఎంతవ్యవధి ఉండేది చెప్పసాధ్యం కాదనుచున్నారు. అధికారం భారతీయులకు వప్పచెప్పటానికి సంబంధించిన అనేక ఇతరవిషయాలు తేలేవరకు బ్రిటిషుప్రభుత్వం ఈ తేదీ నిర్ణయంచేయరని అనుకుంటున్నారు. నూతన రాజప్రతినిధి అనేక విషయములను అతి శీఘ్రంగా తెలిసికోవలసియున్నది. ఉన్న కాలపరిమితినిబట్టి పనిచేయవలసియున్నది. ఏరాజప్రతినిధికూడా ఇంతక్లిష్టపరిస్థితిని ఎదుర్కొనియుండి యుండడు. ఎప్పటికప్పుడు అలాంటిదానికి అవకాశమున్న ప్రస్తుతము భారత రాజకీయాలలో అసాధారణసంఘటన ఏదీ వస్తుందని ఎవరూ అనుకొనుట లేదు.

ఇప్పుడు రాజ్యాంగ నాటకం ఆఖరిఘట్టాన్ని చేరుతుండేసరికి, ప్రభుత్వము అనుసరించుచున్న భారత విధానానికి పరిణామయం వచ్చినదని పార్లమెంటులోని కార్మిక సభ్యులు ప్రకటించుచున్నారు. ఈ పరివర్తన సమయంలో వచ్చే క్లిష్టపరిస్థితుల నెదుర్కొనటానికి తమ ప్రభుత్వ అండ నిలువదలచినారు. పరిస్థితులను గమనించి కన్సర్వేటివుల వైఖరి తమకు అంగీకారము కాకపోయినా ప్రభుత్వవిధానమును ప్రతిఘటింపదలచలేదు. చిన్నవైనప్పటికీ పెద్దసంప్రదాయమున్న లిబరలు పార్టీకూడా ప్రభుత్వమును బలపరచగలదు.

ఎన్నికల తగాదాలను పరిష్కరించడానికి ఏర్పాటుచేసే ఎలక్షన్ ట్రిబ్యూనల్స్ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి సూపర్‌వయిజరీ కమిటీలను, రాష్ట్ర కాంగ్రెసుసర్వసభ్యసంఘాలనియమిస్తవి. వోటర్ల జాబితాలను తయారుచేసే బాధ్యత కూడా రాష్ట్రకాంగ్రెసు సర్వసభ్య సమావేశాందే.

రాజకీయ పరిస్థితి అస్థిరంగావున్న సమయంలో కాంగ్రెసు నిర్ణాంతాన్ని, లక్ష్యాన్ని నిర్వచించడం మంచిది కాదని ఈ కమిటీవారు నిర్ణయించారు.

భారతదేశానికిబలవత్తర కేంద్రప్రభుత్వం అవసరం

కలనల్ డేవిడ్‌రీస్ విలియమ్సు సంభాషణ

రంగూను, మార్చి 22: "భవిష్యత్తులో సోషలిస్టు భారతదేశములో సర్వశక్తిదాలు ఉండవు," అని కలనల్ డేవిడ్‌రీస్ విలియమ్సు రంగూన్‌లో చెప్పినాడు. ఈయన బ్రిటిషు పార్లమెంటులో లేబరు సభ్యుడు. కామన్సు సభలో "కామన్‌వెల్తు గ్రూపు" అధ్యక్షుడు. ఇప్పుడు సరిహద్దు ప్రాంతాల విచారణ సంఘ అధ్యక్షుడుగా బర్మాలో ఉన్నాడు. ఈయన ఈ రోజున పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ ఈ విధముగా చెప్పినాడు: "భారతదేశములో వర్గవైషమ్యాలు పరిస్కారము కావని నేను అనుకొను. భారతదేశములో కాకుండా అనేక ఇతరదేశాలలో హిందూ ముస్లిములు సఖ్యముతో హాయిగా వుండడము చూచినాను. ఈదేశములోకూడా భారతీయులు అనేకమంది హిందూ ముస్లిము భేదాలు లేకుండా నివసించడము చూస్తూనే వున్నారు. ఈ విధముగా భారతదేశములోహిందూ ముస్లిములు సఖ్యముతో ఉండడము ఎందుకు సాధ్యముకాదో తెలియడము లేదు. భారతదేశములో సోషలిస్టుపైభరి వృద్ధి అవుతూవుంది. సోషలిస్టులు కాంగ్రెసు సాయములేకుండా నిలబడడానికి భారతదేశములో నిశ్చయించుకొన్నారు. ఇందుకు సం

ప్రజలకు నచ్చిన సిగరెట్టు



Bears'
ELEPHANT
CIGARETTES

సిగరెట్టు
ఒక
తానీ

THOMAS BEAR & SONS. LONDON

E/30

పురుషులందరికీ
సత్వర విముక్తి

ఆ నొప్పులను వెంటనే తరిమివేయును. కొన్నిరుక్కుడు జామా ఆయిల్ రాచి రుద్దితే ఉటుపంటి నొప్పి అయినా మాయమగును. ఈ అద్భుత చికిత్సను ఒకసారి చూడుము.

జామా ఆయిల్

హోల్‌సేల్ కమిషన్ ఏజెంట్లు, డ్రగ్గిస్టులు,
95, నైనియప్పనాయకవీధి పి. టి. మదరాసు, 3.

Tel: address "ORANAMENTAL"
ORIGINAL STAR RANGOON DIAMONDS

TRADE MARK

ఒరిజినల్ స్టార్ రంగూన్ వజ్రములు
GOLDEN STAR DIAMOND COMPANY,
గోల్డన్ స్టార్ డైమండ్ కంపెనీ
పెద్దబజార్ - తిరుచినాపల్లి.

AVAILABLE :
ORIGINAL RANGOON DIAMONDS
ఒరిజినల్ రంగూన్ డైమండ్లు దొరకును.

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు
ఇది

జలుబు, దగ్గు, ప్రారంభదశలలోను, ముదిరినను, కొనుక్కుడికలు, న్యూమోనియా, కక్కుపాయిదగ్గు, పుల్బసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల నన్నిటికి అద్భుతం చక్కని.

బెంగాల్ కెమికల్
కలకత్తా :: బాంబాయి.

ఏజంట్లు : ఎస్. వేంకటరామ అండ్ కో, 41, ఎలుగుపేట్, మదరాసు.

విభేదాలకు అతీతులు కావలెనని రాష్ట్రపతి హితవు

మదరాసులో పౌరసన్మానం

మదరాసు, మార్చి 22 : "ఈ తరహాలు స్థానంలో అనాదిగా విభేదాలు ఉన్నమాట నిజమేగాని మీ రాష్ట్రంలో స్వతంత్రమైన విరోధాలు ఉండకపోయినను రాజకీయాలలోనేగాక సాంఘిక విషయాలు మొదలను ప్రతివిషయంలో మీరలు విభేదాలను సృష్టించుకొంటున్నారు. విభేదాలను మీరు సులభముగా నష్టపోవచ్చు." అని రాష్ట్రపతి ఆచార్య జే. బి. కృపలానిగారు నిన్న సాయంత్రం మదరాసు కార్పొరేషను మేయరు, సభ్యులు సీపుల్సు పార్కున గల స్టేడియంలో వారి కొసగిన పౌరసన్మానం సందర్భమున విన్నవించిరి. ప్రజలను ముందట స్టేడియంలోకి టికెట్లుమూలమునను తరువాత ఉచితంగాను వదిలిరి.

రాష్ట్రపతి స్టేడియమునకు రాగానే మేయరు శ్రీ టి. సుందరరావు నాయుడు తాత్కాలిక కమిషనరు శ్రీ సి. నరసింహం గారు తదితర ప్రధాన కార్పొరేషను ఉద్యోగులు వారికి స్వాగతమొసగి వేదికపై కొచ్చిని వెడలిరి. బాగా అలంకరించబడియుండిన రెండుఏనుగులు యిరువైపులా నిలిచియుండినవి. మేయరుగారు ప్రధాన అతిథికి పుష్పమాల వేసి స్వాగతమొసగుమా యీవిధంగా ప్రసంగించిరి. అత్యంత ముఖ్యమైన పనిమీద మీరు యీ రాష్ట్రానికి వచ్చియున్న విషయం ఎల్లరకు తెలియును. మంత్రివర్గ విభేదాలు పరిష్కారమై రాష్ట్ర ప్రజలందరి యొక్క ఆమోదంగల స్థిరమగు మంత్రివర్గం ఏర్పడగలదని ఆశిస్తున్నాం. కాంగ్రెసులో అనేక సంవత్సరాలుగా సేవ త్యాగము చేసిన మీరు యీసమస్యను జయప్రదముగ పరిష్కరించ గలరుతారని నమ్ముచున్నాము. ఈ రాష్ట్రంలో యితరపార్టీలలోవలె మతకలహాలు లేవని చెప్పగలము. నగరము ఆరోగ్యవంతముగాను రమణీయముగాను నుండునట్లు చేయ కార్పొరేషను ప్రయత్నిస్తున్నది.

రాష్ట్రపతి ప్రత్యుత్తరం

రాష్ట్రపతి కృపలానిగారు తనకు మదరాసు కార్పొరేషనువారు చేసిన గౌరవానికి కృతజ్ఞతాపూర్వక వందనములను తెలియజేస్తూ యిట్లనిరి. ఈ గౌరవం నాకు వ్యక్తిగతమైనదికాదు. నేను చెందియున్న కాంగ్రెసుది. ప్రజలకై స్వాతంత్ర్య పోరాటమును సాగిస్తున్నది. కాంగ్రెసుసంస్థ ప్రజాహితములను కల్పించుటకు పాటుపడుటం మునిసిపాలిటీల బధ్. ప్రజాస్వామ్యం విషయంలో యిక్కడ తెల్పిదుపొందుటకు అవకాశమున్నది. ప్రజాస్వామ్య పద్ధతులను సరిగా అనుసరించ వలసినయెడల ప్రతిగ్రామం సర్వవిధమైన ప్రజాస్వామిక హక్కులకలిగిన 8వ బ్లాకుగా ఉండునట్లుచేయుటం మంచిది. రాజకీయాలలో పాల్గొనువారందరు ఓటర్లు రమకుయిచ్చిన ఓట్లను ట్రస్టుగాభావించి ప్రజాభ్యుదయానికి శ్రేయస్కరముగా వ్యవహరించాలిగాని రేపురేపు పార్టీకలను తుట్టుకునుకు తమకుటుంబం మేలునే ఆకాంక్షిస్తూ వ్యవహారాలను ఆలోచించరాదు ఏమాత్రం పనికిరాదు. ఆ భావాలను మాని నిజమైన ప్రజాసేవకులని అందరు ప్రయత్నించాలని కోరిరి. మేయరు సభ్యులుచేసిన గౌరవానికి మారొకపర్యాయం వందనములు తెలుపుతూ ఉపన్యాసం ముగించిరి.

తరువాత అతిథులెల్లరు అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ సమయమున నృత్యప్రదర్శనం కొంతసేపు జరిగినది.

కర్నూలులో కట్టెల కరువు

కలెక్టరు కొత్త ఉత్తరువు

కర్నూలు మార్చి 29 : "రామకంట్రాక్టరీసుకొనునప్పటికంటే, ఇప్పుడు కూలి, రవాణా ఖర్చులు హెచ్చుగనుక అయినప్పటికి పత్రతో కంట్రాక్టర్లు కర్నూలు పట్టణమునకు కట్టెలు కంట్రోలుకిట్టుకు సరఫరా చేయవందున మార్చి 15 వ తేదినుండి రూపాయికి $4\frac{1}{2}$ మణుగులకు బదులు $2\frac{13}{16}$ మణుగులు ఇవ్వాలని జిల్లాకలెక్టరు గారు నిన్నను ఒక ఉత్తరవు జారీచేశారు.

కలెక్టరుగారు యీ విషయమునను పత్రికా విలేఖరుల సమావేశములో వివరిస్తూ యిందువలన పూర్వం చేసిన వాగ్దానములకు వ్యతిరేకముగా నడుచుకున్న కంట్రాక్టర్లకు జుర్మానాలు విధించుటచేగాక వారినిబొలగించి గ్రామస్థులకు తేలికపాటుచేసి కర్నూలు పట్టణమునకు కట్టెలువచ్చునట్లు తేర్పాటులు గావించబడిన వన్నారు. పట్టణమునకు వచ్చు కట్టెలను ఆదోని పత్రికలు టన్నుకు రూ. 27 వంతున తీసుకొని చిల్లర వర్తకులకు డాలరుకు రూ 30-12-6 వంతున విక్రయించుచుండనీ, చిల్లరవర్తకులు ప్రజలకు రూ. 32-0-0 వంతున విక్రయింతురనీ చెప్పిరి.

మధ్య వ్యాపారులుగా ఉండి బోగస్ పేరు స్టాక్సు వారికి టన్నుకు రూ 3-12-6 అవసరంగా యిచ్చుటకు బదులు కట్టెలకై ప్రత్యేకముగా నియమింపబడిన డిప్యూటి విసాల్దారు కట్టెల పంపకము చూడవలసి అని విలేఖరులు ప్రశ్నించగా అట్లు చేయుటకు వీలుకాదని కలెక్టరుగారు తెలిపారు. స్వ. వి.

స్థానిక సంస్థలపట్ల ప్రభుత్వ వైఖరి

మదరాసు మేయరు తీవ్ర విమర్శ

చెన్నపురి, మార్చి 22: చెన్నరాష్ట్రీయ మునిసిపల్ అధ్యక్షుల సమావేశాన్ని నేడుదయం 11-30 గంటలకు ప్రారంభిస్తూ మద్రాసు మేయరు శ్రీ టి. సుందర్రావు నాయుడుగారు స్థానికసంస్థలపట్ల మదరాసు ప్రభుత్వం వహించిన వైఖరిని తీవ్రంగా విమర్శించారు. సమావేశ అధ్యక్షులు మహమద్ ఇస్మాయిల్ (అసెంబ్లీ ప్రతిపక్షనాయకుడు) బెంగుళూరు నెల్లిసందువల్ల తిరిగి వెళ్లి మునిసిపల్ అధ్యక్షుడు రావుబహదూరు కాంతిమతినాథంపిళ్లై అధ్యక్షత వహించారు. రేపు తెలుసుపంపత్సరాది కావడంవల్ల బళ్లారి, చిత్రాకోట్ మునిసిపల్ అధ్యక్షులిద్దరూతప్ప ఆంధ్రదేశంనుంచి ఎవ్వరూ సమావేశానికి రాలేదు.

స్థానిక స్వపరిపాలనను అంతమొందించడానికి కాంగ్రెసుప్రభుత్వం కొన్ని శాసనాలను నిరంకుశంగా అమలు జరుపుతున్నదనీ, ప్రజలచే ఎన్నుకోబడిన మంత్రులే ప్రజాసంస్థల అభివృద్ధిని నిరోధించడం శోచనీయమనీ మేయరు శ్రీ సుందర్రావు నాయుడుగారు ప్రారంభోప న్యాసంలో అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రాతినిధికలైన ఈ సంస్థలను స్పెషల్ ఆఫీసర్ల చేతికి ఒప్పగిస్తున్నారు. మద్రాసు కార్పొరేషన్, సవరణ చట్టాన్ని తయారుచేసేముందు కార్పొరేషన్ కౌన్సిలును సంప్రతించాలని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం మన్నించలేదు.

అధ్యక్షులు వెంటనే మునిసిపాలిటీ ఎన్నికలు జరపాలని అన్నారు. మునిసిపల్ ఎన్నికలలో అధ్యక్షులు, కౌన్సిలర్లు జోక్యంచేసుకుని సమ్యమైన ఎన్నికలు జరగకుండా చేస్తున్నారని ప్రభుత్వం చేసిన ఆరోపణ సరైనది కాదన్నారు. మునిసిపల్ అధ్యక్షుల మాదిరిగా మంత్రులు కూడా జీతాలు తీసుకోకుండా పనిచేసినప్పుడే వారు సరైన ప్రజాసేవకులు కాగలరన్నారు.

1946 నవంబరులో ఎన్నికలు జరగవలసిఉండగా ప్రభుత్వం వాయిదా వేసింది. 1942 చట్టాన్ననుసరించి ప్రస్తుతపు మునిసిపాలిటీలు 1947 మార్చి 31వ తేదీతో రద్దవుతాయి. తిరిగి ఎన్నికలు జరగాలి. ఏప్రిల్ 1 వ తేదీనుంచి ఎన్నికలు జరిగి తిరిగి మునిసిపాలిటీలు ఏర్పడేలోగా ఈ సంస్థలను నిర్వహించడానికి ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను లేక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించేఉద్దేశంతో శాసనసభలో ఇటీవల ఒక సవరణచట్టం ప్రవేశపెట్టింది. అట్లు స్పెషల్ ఆఫీసర్లను నియమించరాదనీ, వెంటనే ఎన్నికలైనా జరపాలి, లేదా ప్రస్తుతపు మునిసిపాలిటీలు ఎన్నికలు అయ్యేదాకా అధికారులు పనిచేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం ఒక తీర్మానం చేసింది. దీనికోసం సవరణ చట్టంలోని 3 వ సబ్ సెక్షన్‌లో నవ విషయాన్ని తొలగించాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

మునిసిపల్ అధ్యక్షుల సమావేశాన్ని 1937-38 లో శ్రీ. శివమణ్ముగం పిళ్లైగారు (ప్రస్తుతం అసెంబ్లీ స్పీకరు) మేయరుగా ఉండగా స్థాపించారు. శ్రీ పిళ్లైగారు సమావేశానికి పంపిన లిఖిత సందేశాన్ని అధ్యక్షులు చదివి వినిపించారు.

శ్రీ రామకృష్ణ సమాజ వార్షికోత్సవము

తిరుత్తని, మార్చి 18 : ఈ తాలూకా కంచిరాజు నరవరాజు కంట్రికయందలి శ్రీ రామకృష్ణ సమాజ వార్షిక మహోత్సవము మొన్నను జరిగినది. చెన్నపురి శ్రీ రామకృష్ణమఠ ప్రచారకులును, "శ్రీ రామకృష్ణజ్యోతి" సంపాదకులు నగు శ్రీ చిరంతనానందస్వాములవారు ఆ నాటి సభకు అధ్యక్షత వహించి "శ్రీ రామకృష్ణ-వివేకానందస్వాముల సందేశములు" అను విషయమునగూర్చి ఉపన్యాస మొసగిరి.

సారస్వత సమాజ వార్షికోత్సవం

తిరుత్తని, మార్చి 18 : తిరుత్తని బోర్డు హైస్కూలు ఆంధ్ర సారస్వత సమాజ వార్షికోత్సవము మొన్నను శ్రీమతి జాన్సీ సీతామహాలక్ష్మమ్మగారి అధ్యక్షతను జరిగినది. తోట లక్ష్మణస్వామి, సింగరాజు రామలింగ శాస్త్రులు, ఆంధ్రత్వము-ఆంధ్ర భాషా ప్రశస్తి అను విషయమును గూర్చి ఉపన్యసించారు.

కేంద్ర రాజ్యాంగం గురించి ప్రశ్నావళి

న్యూఢిల్లీ, మార్చి 20 : భారతదేశ నూతన రాజ్యాంగానికి సంబంధించిన అనేక ప్రధానాంశాలపై కేంద్ర రాష్ట్రశాసనసభల సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొనే నిమిత్తం రాజ్యాంగపరిషత్తు సలహాదారు ఒక సమగ్రమైన ప్రశ్నావళి తయారుచేసి దానిని దేశంలోని వివిధ శాసనసభల సభ్యులకు జారీచేశాడు. రాజ్యాంగరచన 1948 వ సంవత్సరం జూన్‌లోగా సమాప్తం కావాలన్న ఆతురతకొద్దీ కేవలం పని తేలికచేసుకోవాలన్న ఉద్దేశ్యంతోనేగాక, భవిష్యద్రాజ్యాంగానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై శాసనసభ్యులందరికీ తమ వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించడానికి తగిన అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో కూడా ఈ ప్రశ్నావళి జారీచేయబడింది. ప్రశ్నావళిలో ప్రధానంగా కేంద్రరాజ్యాంగానికి సంబంధించిన ప్రశ్నలే ఉన్నవి; అయితే, వీటిలో కొన్నింటిని రాష్ట్ర రాజ్యాంగాలకుకూడా అన్వయింపజేయవచ్చును.

ప్రశ్నావళికి ఏప్రిల్ 10 వ తేదీలోగా సమాధానాలు పంపవలసిందని శాసనసభా సభ్యులకు విజ్ఞాపించడమైనది.

ప్రశ్నావళిలో కొన్ని ప్రధానమయిన ప్రశ్నలను ఈ దిగువ ఉదహరిస్తున్నాము.

భారత సమితి ప్రభుత్వ నాయకుని పదవికి చేయవలసిన నామకరణం ఏమిటి? ప్రభుత్వ నాయకుణ్ణి ఎంచుకోడానికి అవలంబించవలసిన పద్ధతి ఏమిటి? అతడు నిర్వహించవలసిన కార్య కలాపాలేమిటి? సమితి ప్రభుత్వ కార్యవర్గం బ్రిటిషు మంత్రివర్గం మోస్తరుగా (పార్లమెంటరీ పద్ధతిన) నిర్మాణం కావాలా? లేక అమెరికా కార్యవర్గం వలె (నాన్ పార్లమెంటరీ పద్ధతిన) ఉండాలా? లేక స్విస్ కార్యవర్గం మోస్తరుగా (మిశ్రమ పద్ధతిన) ఉండవలెనా? ఈ మూడూ కాకపోతే, అనుసరించ దగిన మార్గాంతరం ఇంకేమైనా ఉన్నదా? సమితి శాసన సభను నిర్మించడానికి అవలంబించ వలసిన విధానంఏమిటి? శాసనసభలో వివిధ వర్గాలకూ, వివిధ తరగతులకూ తగిన ప్రాతినిధ్యం సమకూర్చడం ఎలాగు? ఇత్యాది.

ఇంతేరువద్ద సముద్రంలో జపాన్‌వారి మందుగని

కోస్తా ప్రజలకు భారత నౌకాశ్రయ వారి హెచ్చరిక

మచిలీపట్నం, మార్చి 19 : ఈ తాలూకా ఇంతేరుగ్రామం సముద్రతీరానికి జపానువారి మందుగని ఒకటి కొట్టుకు వచ్చింది. భారత నౌకాశ్రయపు నెందిన శ్రీ ఎ. కె. మూర్తిగారు ఇంతేరువెళ్లి దానిని పరీక్షించి, తెరచి చ్రేల్చివేశారు. జపానువాదివరలో సముద్రంలో వుంచిన మందుగనులు తేలి ఇట్లా కోస్తాకు కొట్టుకు వస్తున్నాయనీ, ఇట్లా వచ్చినవాటిని ప్రజలు ముట్టుకోకుండా, నౌకాశ్రయవారికి తెలియచేయాలనీ మూర్తిగారు కోస్తా ప్రజలను హెచ్చరిస్తున్నారు.

ఇటీవల ఇంతేరువద్దను గ్రానేడులు గల పెట్టె ఒకటి కొట్టుకురావడం, గ్రామస్థులు ఇద్దరు వాటిని ముట్టుకొనగా అవి పేలి ప్రమాదం జరగడం ఈ పత్రికద్వారా తెలిసినదే. స్వ. వి.

కర్నూలు, కడపజిల్లాలలో మిల్లు బట్ట రేషనింగు

చెన్నపట్నం, మార్చి 21 : కర్నూలు కడపజిల్లాలలో ఈనెల 20 వ తేదినుంచీ మిల్లుబట్ట రేషనింగు అమలుచేయవలసినట్లు ఆజిల్లాల కలెక్టర్లు తెలిపారు.

నెహ్రూ, గాంధీజీల విగ్రహావిష్కరణ

కోవై, మార్చి 19 : ఈ పట్టణ యువజన కాంగ్రెసువారు రైలు పేటలో నెహ్రూగా విగ్రహమున్నూ, పాతఊరులో గాంధీజీ విగ్రహమున్నూ ప్రతిష్ఠించారు. నెహ్రూగా విగ్రహప్రతిష్ఠ కల్లూరు సుబ్బారావుగారు, గాంధీజీ విగ్రహప్రతిష్ఠ మోతే నారాయణరావుగారూ జరిపారు. స్వ. వి.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ

హైదరాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నవాబ్ సయ్యద్ జంగ్ బహదూర్ ఈనెల 31-వ తేదినుంచి విరమిస్తారు. కొత్తవారు వచ్చేలోగా న్యాయమూర్తి అబ్దుల్ సమీద్ ఖాన్ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తారు.

హైదరాబాద్ కంట్రోల్మెంటు ప్రాంతంలో పరిపాలనాధికారం తనకు తిరిగి ఇచ్చివేయాలని నిజాంప్రభుత్వం భారత ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

గత యుద్ధకాలంలో సైనికాధికారులు డీసన్, పరంజల్, రాయదూన్, అలీ, పరంజెర్వులలో కట్టిన విమానాశ్రయాలను పౌరవిమానయానాభివృద్ధి నిమిత్తం తన స్వవలసిందనిహామీ సీజాం ప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నది.



నెలకు రు. 775 సంపాదించు

మాస్టాండర్డ్ న్యూగోల్డు, ఫ్యావనబుల్ నగల సంగతి గురించి చెప్పనక్కరలేదు. ఒరిపిడిరాయిమీద యీ బంగారు అచ్చమైన నవరసు బంగారమువలె రంగు, కాంతికలిగి, తేలికగా సాగు మెత్తదనము కలదని, అందరికి తెలిసిన విషయమే. దీని అమ్మకమువల్ల మా సేల్స్‌మెన్ వేలకు వేలు సంపాదించుచున్నారు. మీరు మాత్రమెందుకు సంపాదించరాదు? నేడే మా ఏజెన్సీసరళులకు వ్రాయండి. మా ఏజెంట్లకు సచిత్రమైన కాటాలాగుతోపాటు, ఒకజత చెవిపోగులు ఒక జత గాజులు, ఒక్కలాకెట్ రెండు బొంబాయి రకపు ఉంగరములు పంపుదుము.

United Traders, Shiva Nivas
Souterganj, Cawnpore.

గవరియా మిక్చర్
రెగరోగములకు గ్యారంటీగా పనిచేయును
సీసా 1-కి రు. 3-0-0.
రుద్రా మెడికల్ హాల్, బెజవాడ.

సిద్ధమైన శబ్దోత్పత్తికి

బ్యాండు సరిగా పుంపని చూడుకోండి.

తంబోధరరు :
స్టీలుసిడిల్సు 200 లకు రు 1/4
లాంగప్లేకు 100 లకు రు 1/-
గోల్డన్‌టోన్ 100 లకు రు 2/-

ఇండియాలో హోల్‌సేలర్లు :
కాస్మోస్ అండ్ కోస్టార్ లిమిటెడ్,
11, బ్రిటిష్ ఇండియా స్ట్రీట్, కలకత్తా.

పూర్వ కాలపు చికిత్స

హార్మోసోకా

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు
దాదా అండ్ కంపెనీ,
86 నైనియప్పనాయకన్ వీధి, పి. టి. మద్రాసు



విండోల

బాగా జబ్బుపడిన తరువాత శీఘ్రముగా కోలుకొనుటకు అదర్శమైనటానిక్కు. అది కోల్పోయిన ఆరోగ్యమును గూర్చును.

నేటినుండి మొదలు పెట్టుడు.

STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA

మద్రాసు ప్రెసిడెన్సీకి డిపో మేనేజరు.
వి. పి. శివంగారు,
114 నైనియప్పనాయకన్ వీధి, పి. టి. మద్రాసు



అతర్షణీయమైన ఫౌంటెన్ కలములు

పెనిడెంట్ ఫౌంటెన్ పెన్
గోల్డుగోల్డు ఫిక్సెడ్‌క్లిప్పు, గోల్డుగోల్డు బ్యాండు, యిరిడియం స్ట్రిప్పు పాళీ.

ఒలింపిక్ ఫౌంటెన్ పెన్
గోల్డుగోల్డు క్యాప్, అస్మిరాయిడ్ పాళీ.

డీలర్లకు ప్రత్యేక బోనుధరలు.

అన్నిరకాల అమెరికన్ ఫౌంటెన్‌కలాలు దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు :
కిరాణ అండ్ కంపెనీ, లిమిటెడ్,
ఫౌంటెన్ పెన్, ఫౌంటెన్ పెన్ విక్రేతలు, & మాన్యఫాక్చరరుల రిప్రజెంటేటివులు
82, వాకాయనమొదలివీధి, మద్రాసు. పి. టి.

"మీ దంతవైద్యుని చూడండి
మీ దంతములగురించి తెలిసికొనండి"

మీ దంతవైద్యుని చూడండి, మీదంతములగురించి తెలిసికొనండి. మీ టూత్ పేస్టు వాడి తరవాత కలుగు హాయిదనమును గమనించండి. నీం టూత్ పేస్టుయొక్క గుణమునకు అది అందరికి ఆదరణపాత్రమైనది. మంచి దంతవైద్యులు మంచి టూత్ పేస్టు దండుగకాదు. దంతవైద్యులకు యిచ్చేటట్టు అదా చేసుకోవడం, టూత్ పేస్టు వాణ్ణాం తగ్గించడం, పోడిమీలో చేరదు. దంతముల రక్షణకు, నీం టూత్ పేస్టు శ్రేష్ఠమైనది.



Neem
"నీం"
వేపప్రేళ్ల గుణములు కలిగిన
టూత్ పేస్టు యిది యొక్కటే.
Calcutta Chemical.

COPYRIGHT, CALCUTTA CHEMICAL J.A.2

గాంధీజీ బీహారు పర్యటనం

స్వదేశీవాలకు వెళ్లమని ముస్లింలకు హితవు

పాట్నా, మార్చి 23: గాంధీజీ మామూలుగా తన ప్రార్థనానంతరంగా సభలో ఉపన్యాసం చేయరు. కానీ ఆ ఆనవాయితీని తప్పించి ఇక్కడికి తిరిగి వచ్చిన మర్నాడు ప్రార్థనా సభలో ఉపన్యసించినారు. ఆయన ఇంతకు పూర్వం ఒక బహిరంగసభలో ఉపన్యసించినారు.

మతకొట్టాటలు చెలరేగుతూఉన్న కష్టపుగోడల్లో హిందువులూ, ముస్లింలూ కలసి శాంతిని కాపాడి ఏ కోణంలోనైనా కలిగిన హిందూ, ముస్లిం ప్రజలు పరస్పరం గౌరవించుకోవడం ఎంతో ఆనందిస్తున్నానని గాంధీజీ తెలియజేసినారు. శాంతిని కాపాడిన హిందూ, ముస్లిం ప్రజల మనోస్థైర్యాన్ని అభినందించిరి.

బీహార్ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలవారు పోస్టలాఫీసు ప్రజలను అనుసరించరాదని, తద్వారా బీహార్ యావద్భారతపు చేరికకు అదనపు అభిప్రాయం కాగలదని తాను ఆశిస్తున్నానని గాంధీజీ తెలిపారు. అక్టోబరు, నవంబరు మాసాల్లో ఉతిపోలయినవి, అమానుషమైన పనులు జరిగినవనీ, మానవుడు ఉన్మాదావస్థలో ఉండగా తప్పులు చేయడం జరుగుతుందనీ, కాని ఆ తప్పులకు ప్రాయశ్చిత్తం చేసుకుంటే భగవంతుడు క్షమిస్తాడనీ గాంధీజీ హెచ్చరించిరి.

హిందువులు, ముస్లిములు సోదరులవలె బీహార్‌లోనే ఇతర ప్రాంతాలలో కూడా ప్రవర్తించినారనీ చెప్పిరి. హిందువులు ముఠాలుగా వెళ్లి పాడుపడిపోయిన ముస్లిం ఇళ్ళను తిరిగి వాసయోగ్యం చేయాలనీ, అలా జరిగితే ముస్లిములు యానగ్రంథితిరిగి తమతమ ఇళ్లకు రాగలరని గాంధీజీ సూచించిరి. ముస్లింలను తిరిగి స్వస్థానాలకు జేర్చేందుకే తాను బీహారు వచ్చినానని, ఆపనిలో సఫలం కావడమో, ఆహుతి కావడమో తేల్చుకోవాల్సివుందనీ గాంధీజీ అన్నారు.

పెషావర్‌లోని ఒక నిరాశ్రయుల రక్షణ కేంద్రంలోఉన్న ముస్లిం స్త్రీల పరామర్శించిన పిమ్మట గాంధీజీ వారికిలా చెప్పినారు.

"ఇళ్లు పోయినవారుపోయి ఇతర ప్రాంతాలలో నివాసముల ఏర్పాటు చేసుకోవడం అంత హర్షింపతగ్గది కాదు. అనేక బాధలకు లోనైనవారు తరిగి తమ ఇళ్లకు పోవడానికి భయపడేమాట వాస్తవమే. కాని హిందువులుగాని మనస్ఫూర్తిగా పశ్చాత్తాపం చెంది హృదయపూర్వకంగా ముస్లింల నాహ్వానించి గతాన్ని విస్మరించవలసిందని కోరితే ముస్లింలు తిరిగి తమ ఇళ్లకు వెళ్లకుండా అన్యప్రాంతాల ఆశ్రయం ఏర్పాటుచేసుకొనవలసిన అగత్యం ఏముంది? నాకు బోధపడడంలేదు. హిందువులు, ముస్లింలు సహోదరులవలే ఉండాలి."

గాంధీజీ మసౌర్హా తాలూకాలో ఆగురోజులు పర్యటనంచేసి ఈ సాయంత్రమే పాట్నా తిరిగివచ్చినారు. ఈ సాయంత్రం బంకిపూరు మైదానాలో జరిగిన ప్రార్థన సభలో ఉపన్యసిస్తూ బీహారు గ్రామీణులు వాస్తవంగా పశ్చాత్తాపం చెందినారనీ, ముస్లిం గృహాల పునర్నిర్మాణానికి ధారాళంగా విరాళాలు ఇచ్చినారనీ గాంధీజీ ప్రకటించినారు.

హసాడీ గ్రామంలో ముస్లిం నిరాశ్రయులను కలుసుకొని, అందర్నీ తమతమ ఇళ్ళకు పోవలసిందిగా గాంధీజీ కోరారు. వారికి కలిగిన బాధలు ఎలాంటి ప్రమాదం ఉండదనీ, ముస్లింల కేలాంటి ప్రమాదం హిందువులవల్ల కలిగినా తన జీవితం అంతమైనట్లే అనీ చెప్పినారు. ముస్లిములు గాంధీజీ పలుకు తృప్తిపడినారనీ, తిరిగి తమ ఇళ్ళకు పోతామని వాగ్దానం చేసినారనీ తెలుస్తున్నది.

ఇక్కడే శనివారం గాంధీజీ కస్తూర్బా స్మారక దినం జరిపినారు.

చాంగ్‌కైషేక్ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

గాని, అనవసరమైన ఒప్పందాలకు లోనుగావడంగాని కమ్యూనిస్టులు చేయడం లేదు. చైనాలో అత్యంత ప్రధానమైన టీన్‌స్టీన్‌పుల్లో చైనాయార్థాన్ని చైనం చేసుకొని తిరిగి రాకపోకల ప్రారంభింపజేయడానికే, ప్రస్తుతం, ప్రభుత్వ సైన్యాలు, పింటంగ్‌కు దక్షిణంగానూ, మధ్యగానూ యిప్పుడు దండయాత్ర సాగించవని తెలుస్తోంది.

సర్వసైనికశక్తిని విచ్ఛిన్నంచేసి, గోరిల్లా యుద్ధతంత్రాలు తయారుచేస్తే, కమ్యూనిస్టులకుపులో ఉంచడం లేక పని అనిప్రభుత్వం అభిప్రాయపడుతుంది. కాని యిప్పుడు ట్సింగ్‌టోయూనాన్ చైనుయార్థాన్ని అరికట్టేందుకు ఈ తర్గత పింటంగ్‌లో కమ్యూనిస్టులే మరుగా దాడి ప్రారంభించారు.

21 వ దళానికి చెందిన కమ్యూనిస్టు సేనాని జనరల్ తోయెన్ సింగ్ యూనాన్ యుద్ధంలో నిహతుడైనట్లు చైనా కేంద్ర వార్తా సంస్థవారు ప్రకటించారు.

ముస్లిములు తగువారు కొత్తదారి తొక్కవలెను

లేదా పంజాబు బెంగాలు విభజన తప్పదు

లాహోరు, మార్చి 22: అఖిలభారత సభ్యులకున్నూ రెండు సంస్థానాలకున్నూ కేంద్ర శాసనసభలో పరస్పరమూ అంగీకరించేటట్లయితే పంజాబు శాసనసభలో అకాలీ సభ్యులున్నూ కాంగ్రెసు సభ్యులున్నూ ముస్లిములీగువారితో కలసి మిశ్రమప్రభుత్వము సాగించడానికి ఏర్పాటు చేయడము కిందికి తేలుతుంది. దేశాన్ని చీలికలు చేయడానికిన్నీ వీలు కలుగచేయడానికిన్నీ అంతూ పంతూ ఉండదు. ఈ విధముగా భారతదేశాన్ని అంతా విభాగాలు చేయడానికి ముస్లిము లీగువారు అంగీకరిస్తారని నేను అనుకోను. అయితే కేంద్రములో హిందువులతో పాటుముస్లిములు ఉండడానికి ముస్లిములీగులు ఇష్టపడక పోయేటట్లయితే హిందువులు, సిక్కులు, ఇంకా ఇతర అల్పసంఖ్యాకవర్గాలవారున్నూ పంజాబులోనూ ముస్లిములు అధిక సంఖ్యాపులుగా ఉన్న రాష్ట్రములలోనూ ఎంచుకు ఉండవలెనో తెలియడములేదు. ప్రస్తుత స్థితిగతులలో పంజాబులో కాంగ్రెసు సభ్యులున్నూ అకాలీ సభ్యులున్నూ ఎందుకు ముస్లిములీగువారితో కలసి మిశ్రమ ప్రభుత్వాన్ని సాగించరాదో తెలుసుకోవలెనని ఇతర రాష్ట్రాలవారు కుతూహలపడుతూ ఉన్నట్లుగా ఉంది. ఈ విధమయిన మిశ్రమప్రభుత్వము ఆర్థికముగానూ, రాజకీయముగానూ యోగ్యమయినది అయినట్లయితే కేంద్రములోకూడా ఇటువంటిమిశ్రమప్రభుత్వము ఎందుకు ఉండకూడదో తెలియడములేదు. అంగువల్ల ముస్లిములీగువారు కేంద్రములో ఈపద్ధతిని అంగీకరించేట్లయితే పంజాబులో మిశ్రమప్రభుత్వము సాగించడానికి వారకు ఏ విధమయిన అభ్యంతరమున్నూ లేదు. రాష్ట్రములో మంత్రివర్గములోనిది సమష్టి బాధ్యత అనే విషయము మరిచిపోరాదు. ఈ పద్ధతే కేంద్రములోనూ ఆచరణలో ఉండవలెను. ఈవిషయము ఇతరరాష్ట్రాల వారు గమనించవలెను. ఇప్పుడు ఇంతకూ ముస్లిములీగువారు కొత్తదారితొక్కవలెను అందరినీ ఐక్యము చేసేనిమిత్తము పట్టవలెను లేదా పంజాబు, బెంగాలు రాష్ట్రాల విభజనము తప్పదు."

సేనలఏర్పాటు

(1 వ పేజీ తరువాయి)

రానున్న రెండు మూడు వారాల్లో చాలా అరెస్టులు జరుగుతవని తెలుస్తున్నది.

రావల్పిండి, అటాక్ జిల్లాలో పరిస్థితులు యథాస్థితికి వచ్చినవని, అంతా ప్రశాంతంగా ఉందని పోలీసు అధికారులు చెప్పినమాటలవల్ల తెలుస్తున్నది. జీలం జిల్లాలో చకాల్ సబ్‌డివిజన్‌లో కొద్దిగా అల్లరులు జరుగుతూ ఉన్నవి.

పరిహద్దుగాష్ట్రి పరిస్థితిని తెలుపుతూ ఆ రాష్ట్రప్రభుత్వం శనివారం రాత్రి 8 గంటల 15 నిముషాలకు ఈ క్రింది ప్రకటన చేసింది:

"బుధవారం సాయంత్రం ప్రార్థనలు అయిన తరువాత ముస్లిం సమూహం మార్దాన్ లో ఒక ముఖ్య బజారు పనిస్వాధీనపెట్టారు. మార్దాన్ హజారాజిల్లాలో ఒకటి. దాదాపు నూరుదుకాణాలు కాలిపోయినవి. ప్రార్థన మందిరాలు రెండు పరశురామక్షేత్రి అయినవి. నల్లగు హిందువులు మరణించినారు. ఒకహిందువు, ఒక ముస్లిము గాయపడినారు. పోలీసులు, సైనికులు పరిస్థితిని అదుపులోకి తెచ్చినారు. 14 గంటల కర్ఫ్యూ ఉత్తరువును అమలుచేసినారు. సైనికులు కవాతులలో గస్తీ తిరుగుతున్నారు. అవసరమైన అల్లరినివారణ చర్యలన్నింటినీ తీసుకొంటున్నారు."

అస్సాం పరిస్థితి

బార్‌పెట్టా సబ్‌డివిజన్‌కు చెందిన మాండియా రిజర్వుబలుల్లో పోలీసువారి కాల్పుల ఫలితంగా ఒకరు మరణించినారనీ, గాయపడినవారనీ షిలాంగ్ నుంచి వచ్చినవార్తలు తెలుపుతున్నవి.

ఇతర రాష్ట్రాలనుంచి ముఖ్యంగా బెంగాల్ రాష్ట్రంనుంచి అస్సాంలో ప్రవేశించి ఆందోళనచేయువారిపై కఠినచర్యలు జరపడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించుకున్నది. సుహోంద్రగండ్ వద్ద అస్సాం రాష్ట్రంలో ప్రవేశించడానికి భూబ్రీవాస్తవ్యులు దాదాపు 15 వేలమంది సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్రప్రభుత్వం ఆ పరిసరాల్లో ప్రాంతానికి అదనంగా పోలీసుదళాన్ని, శాంతి సంతి సైనికులనూ పంపినట్లు తెలుస్తున్నది. గోలక్‌గంజ్ వద్ద కూడా ఇలాంటిఏర్పాటే జరిగినట్లు తెలుస్తున్నది.

కామరూప్, గోల్‌పారా, దర్రాంగ్ జిల్లాలలో ముస్లిలీగ్ వారి ఆందోళన ఫలితంగా పరిస్థితులు చాలా విషమించినట్లు గౌహతీనుంచి చ్చిన అధికారవార్తల వల్ల తెలుస్తున్నది గోపీనాథ్ బార్డోలాయ్‌కి, ప్రతిపక్షనాయకుడు సాదుల్లాగారికి జరుగుతూఉన్న రాజీసంప్రతింపులు లీగ్ కోర్కెలను ప్రభుత్వం మన్నిస్తేగాని సఫలం కావని రాష్ట్రముస్లిం లీగ్ తాత్కాలికాధ్యక్షుడు ప్రకటించాడు.

భారతదేశానికి అమెరికా బుణం

న్యూయార్క్, మార్చి 20: ఐరోపా ఆర్థికమండలాలోని పలుదేశాలకు అమెరికా యివ్వజూపిన అప్పు విషయమై అమెరికన్ కాంగ్రెసు చర్చించనున్నప్పటికి, అమెరికా భారతదేశానికి బుణం యిస్తుందని ప్రస్తుతం భావించే అవకాశం లేదు.

భారతదేశానికికూడ అమెరికా అప్పు పెట్టాలని యిటీవల కొన్నివర్గాలవారు చేసిన సూచనపట్ల ప్రభుత్వం సానుభూతి కన్పడుతూన్నా, సుముఖంగా ఉన్నప్పటికీ, యీసూచన ఫలించే అవకాశంలేదని ఒక ప్రభుత్వోద్యోగి తెలియజేశాడు.

"ఇతరదేశాలకు బుణాలిచ్చే ప్రతిపాదనలలో దేనైనాసరే, అమెరికన్ కాంగ్రెసు ఆమోదించి మంజూరుచేయాల్సి ఉంది. కాని రిపబ్లికన్ ప్రాబల్యంగల ప్రస్తుత కాంగ్రెసు మనం విజ్ఞప్తి చేసినప్పటికి యీ బుణాన్నీ కూడ ఆమోదిస్తుందని భావించే అవకాశం ఎక్కడా కన్పించడంలేదు" అని వాణిజ్య శాఖోద్యోగి ఒకరన్నారు.

"గ్రీసు టర్కీదేశాలకు, అమెరికా యివ్వదలచిన ఆర్థికసహాయం విషయమై, ప్రపంచదేశాలలో ఎంతో తుపాను చెలరేగి, తత్ఫలితంగా పరిస్థితి క్లిష్ట స్వరూపాన్ని పూనింది.

దానితో భారతదేశానికరాలపై యితర భారం కేంద్రీకరింపబడిన శాసనసభా సభ్యులదృష్టి మరొకవంకకు మరలింది." అని సుప్రసిద్ధ కాంగ్రెసు సభ్యుడు ఇమ్మాన్యుయల్ సెల్లార్ అన్నాడు.

కాని అమెరికా భవిష్యద్రాజకీయ విధానంపై ప్రజ్వలిల్లిన వివాదంలో భారతదేశం ప్రముఖంగా లేదని దీని అన్వయం గాదు. ప్రపంచరాజకీయ వాతావరణం, భారతదేశం ఒక వుద్ధనుండంగా, రోజూ అమెరికన్ పత్రికల్లో వర్ణింపబడుతునే ఉంది.

ట్రూమన్ సిద్ధాంతాన్ని బలపర్చేవారు, అందుకు ప్రతికూలంగా ఉన్నవారు తమ తమ విభిన్న దృక్పథాలననుసరించి, గోజూ, భవిష్యద్భావాల స్వభావాల్లో అమెరికా జోక్యంవల్ల కలిగే లాభనష్టాలనుగురించి చర్చిస్తూనే ఉన్నారు. అమెరికా రాజకీయ విధానం యింకా సుస్పష్టంకావాల్సి ఉంది. ఈ తరుణాలలో ట్రూమన్ సిద్ధాంతం భారతదేశానికిగూడా వర్తిస్తుందా అనే విషయమై ఊహామాత్రంగానే ఉంటుంది.

కాని యిక్కడి విశ్వసనీయమైన వర్గాలలో విచారించగా, అమెరికానుంచి అప్పు తీసుకొనే ధోరణిలో భారత ప్రభుత్వం ఉన్నట్లు తెలియడంలేదు.

అంధ్రమహాసభకు వాలంటీర్లు

మదరాసులో ఏప్రిల్ 4, 5 తేదీలలో జరుగు ఆంధ్ర మహాసభ మహాసమావేశమునకు సుమారు 100 మంది వాలంటీరులు కావాలనియు, చేరవలసిన విద్యార్థులు తిరుతణిలో మార్చి 24 తేదీ సాయంకాలము 5 గం॥ వి. పి. హాలువద్దకు రాగోరుచు ఆహ్వానసంఘ కార్యదర్శి తట్టా రాఘవాచార్యులు గారు ప్రకటించుచున్నారు.

జర్మనీ భవిష్యద్రాజ్యాంగం

అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల విభేదాలు

వీమర్ రిపబ్లిక్‌ను పునరుద్ధరించాలని మాలటాఫ్

మాస్కో, మార్చి 23: గతరాత్రి విదేశాంగమంత్రులు సమావేశమైనప్పుడు రష్యా విదేశాంగమంత్రి మాలటాఫ్ జర్మనీభవిష్యద్రాజ్యాంగానికి సంబంధించి కొన్ని ప్రతిపాదనలను చేసినారు. వీమర్ రిపబ్లిక్‌ను పునరుద్ధరించాలని మాలటాఫ్ సూచించెను. అమెరికా మంత్రి జార్జిమార్షల్ తాత్కాలిక జర్మన్ ప్రభుత్వాన్నొకదానిని తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. జర్మనీని 10 నుంచి 18 వరకూ చిన్నరాష్ట్రాలుగా విభజించి ఈరాష్ట్రాల అధినేతలతో చేరిన ఒక కేంద్ర జర్మన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈప్రభుత్వ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు ఒక మిత్రరాజ్య కంట్రోలు కౌన్సిలు ఉండాలన్నారు. తాత్కాలిక ప్రభుత్వం అవసరం అనే విషయంలో ఇద్దరికీ అంగీకారం కుదరింది గాని ఆ ప్రభుత్వస్వరూపం విషయంలో సమాధానం కావడంలేదు.

జర్మనీలోని వివిధరాష్ట్రాల కుండవలసిన అధికారాల విషయంలోనే భేదాభిప్రాయం ఎక్కువగా ఉన్నట్లు కన్పిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వం బిచ్చికంగా దర్యతి చేసే అధికారాలకు మించి రాష్ట్రాలకు ఎలాంటి అధికారాలు ఉండరాదని రష్యావాదం. వీమర్ రిపబ్లిక్ రాజ్యాంగాన్ని పునరుద్ధరించాలనే రష్యా సూచనను ఫ్రాన్స్, బ్రిటన్ మంత్రులు పూర్తి ప్రతికూలంగా చూశారు. వీమర్ రిపబ్లిక్ రాజ్యాంగం ఫెడరల్ ప్రజలకు సమ్మతంకాదని వారిద్దరూ ప్రకటించారు. జర్మనీని ఫెడరల్ పద్ధతిని విభజించవలసిన పాశ్చాత్య దేశాల ప్రతిపాదనను మాలటాఫ్ తీవ్రంగా విమర్శించాడు. జర్మనీని విచ్ఛిన్నంచేయడానికే ఇది ఉద్దేశింపబడిందన్నారు. మాలటాఫ్ జర్మన్ రాజ్యాంగం తాత్కాలిక ప్రభుత్వానికి సంబంధించి మొత్తం 9 సూచనలను చేసినారు.

ఫ్రాన్స్ మంత్రివర్గం పతనప్రమాదం

ప్రస్తుతం తప్పింది

పారిస్, మార్చి 22: బ్రహ్మాండమైన తుపానుకు గురియై, తుదకు పతనావస్థను కూడ సమీపించిన, ఫ్రాంచి సోషలిస్టు ప్రధాని రామడియర్ సంకీర్ణప్రభుత్వం, యివ్వాళ కమ్యూనిస్టులు రాజీకి రావడం మూలంగాను, ఆఖరుక్షణంలో రాడికల్ పార్టీ తనవైఖరిని మార్చుకోవడం మూలంగాను బ్రతికి బయటపడగలిగింది.

ఇండోచైనాలో సైనిక కార్యకలాపాల నిర్వహించేందుకు రూపాలు 34000 మిలియన్ ఫ్రాంకుల వ్యయాన్ని ఆమోదించాలనిన్నీ, ప్రభుత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటించాలనిన్నీ, ప్రతిపాదింపబడిన రెండు తీర్మానాలపైనా, మంత్రివర్గంలోని 5 గురు కమ్యూనిస్టు సభ్యులు యితరసభ్యులతోకలిసి అనుకూలంగా ఓటుచేశారు. ప్రభుత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ, ఓటుచేసిన కమ్యూనిస్టు మంత్రులకు, పార్టీ కార్యవర్గ ఆదేశాన్నతిక్రమించి యీఓటింగులో పాల్గొనకుండఉన్న కమ్యూనిస్టు ప్రతినిధులకు సభ్యత్వాజీవితదరడం మూలంగానే రమడియర్ ప్రభుత్వం విషమస్థితిని తప్పించుకో గలిగింది. ఇండోచైనా సైనికవ్యయంపట్ల కమ్యూనిస్టులు అవలంబించిన వైఖరిపట్ల అసంతృప్తిచెందిన రాడికల్‌పార్టీ ప్రతినిధులు, మంత్రివర్గంనుంచి తమ ఐదుగురు ప్రతినిధులను ఉపసంహరించుకోవాలని నిర్ణయించారు. ప్రభుత్వం నుంచి ఉపసంహరించుకొంటామని రాడికల్స్ నిర్ణయించడంతో రమడియర్ ప్రభుత్వం పడిపోయిందనే అనిపించింది. కాని ఇండోచైనా సైనిక వ్యయానికి ప్రతిపాదనకు అనుకూలంగా కమ్యూనిస్టులుగూడా ఓటుచేసి మైనారిటీ అభిప్రాయాలను, మెజారిటీ పార్టియైన కమ్యూనిస్టులు అంగీకరించారని తెలియగానే రాడికల్సు తమవైఖరిని మార్చుకొన్నారు. ప్రభుత్వంనుంచి ఉపసంహరించుకోవాలనే తమ పూర్వనిశ్చయాన్ని ప్రస్తుతానికి వదులుకొన్నారు.

ప్రభుత్వం ప్రతిపాదించిన, ఇండోచైనా సైనికవ్యయ ప్రతిపాదన 411 ఓట్లతో నెగ్గింది. దీనికి ప్రభుత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటించే ప్రతిపాదనగూడా జత చేయబడింది. ఈ విశ్వాసప్రకటన ప్రతిపాదనకు కమ్యూనిస్టుమంత్రులు అనుకూలంగా ఓటుచేశారుకాని కమ్యూనిస్టుప్రతినిధులు యీఓటింగులో పాల్గొనలేదు.

ప్రమాణస్వీకారం

(1 వ పేజీ తరువాయి)

సభలో రాజను, మాధవమీనను, ఓమందూరు రెడ్డిగార్లు ముగ్గురు కొత్తగా సభ్యులు.

"ప్రస్తుతం బడ్జెటు కొనసాగించుటకు అత్యవసరంగా యీ 8 గురు మంత్రులను నియమించితిమి. మొత్తం సంఖ్య నిర్ణయమయిన వెంటనే రిక్త్యనవారి పేర్లను ప్రకటించెదను" అని రెడ్డిగారు తెలిపిరి.

ఈ జాబితా రాష్ట్రపతి కృపలానిగారి ఆమోదం పొందినదాయని ఒక విలేకరి ప్రశ్నింప "కృపలానిగారి ఆమోదము ఆశీర్వచనములను బడసితిని" అని రెడ్డిగారు తెలిపిరి. పిరికంటె ద్విభాషిగా పని చేసేందుకు సి. సుబ్రహ్మణ్యంగారూ వచ్చారు.

మంత్రివర్గ మందిరం

మంత్రులు రాజభక్తి ప్రమాణాన్ని స్వీకరించిన మందిరం సెంటుజార్జికోట ఉత్తరాగ్రాన. తూర్పున గవర్నరుగారికి పశ్చిమాన ప్రధానిగదికి మధ్యగా ఉన్నది. క్యాబినెటు మందిరం ఉత్తర వరాండాలో నుంచుంటే తూర్పున ప్రశాంతమైన సముద్రమూ, దక్షిణవైపున ఓల్డ్‌గన్నేరుచెట్లూ, ఏపచెట్లు, మామిడిచెట్లూ ఉన్నవనమూ, వసంతమాన ఆకాశంలోకి తిలనిగిస్తున్న సిరియన్ చర్చిక్లాక్ టవరూ కనిపిస్తయ్. గదికి తూర్పువైపున రెండు, పడమరవైపు ఒకటి, దక్షిణదిశను మూడు మొత్తం ఆరు వాకిళ్లూ, ఉత్తరవైపున మూడు కిటికీలుఉన్నయ్. గదిలో పైన రెండు ఎలెక్ట్రిక్ పంకాలు, నాల్గు దీపాలుఉన్న రెండు దీపసుచ్చాలు, పడ్డీపాలుగల మరోదీపసుచ్చం మధ్యనా అలంకరింపబడి ఉన్నయ్.

పశ్చిమాభిముఖంగా గవర్నరు ఉన్న తాసనం ప్రాగ్దిశగా మంత్రులకని అష్టదిశ ఆసనాలు మూడు వరుసలలోనూ అమర్చబడి ఉన్నయ్. గవర్నరుఆసనానికి ఎడమవైపున ఒకబల్లపై చక్కని గంటల గడియారం బకటి. గోడమీద 1847 లో ఆర్కాటు నవాబు సింహాసనానీనుడై యున్న దర్బారు చిత్రమూ అలంకరించబడి ఉంది. గోడలపై పశ్చిమ కమలులు, నీలగిరులూ, ఉదకమండలము, కూనూరు మందుకొండలు, మనోజ్ఞమైన జలపాతాలు, కన్నులకింపైనసిప్పారాలోయలూ, విశ్రాంతి మందిరములూ, వర్ణింపబడిన చిత్రాలు పది అలంకరింపబడినవి. గదిలో మూడు అలమరులు, ఆరు చిన్నబల్లలూ, ఉన్నాయి. మంత్రులు గవర్నరుకు ఎదురై పున రాజభక్తి ప్రమాణంచెయ్యటానికి నుంచోటానికి ఒక్క పీట, చేతులు అన్చుకొని చదవటానికి ఒక ఎత్తుబల్లా, కుడివైపున ఒక టేబిళ్లూ ఉన్నయ్.

మంత్రుల ప్రవేశం

5 నిముషాలు ప్రమాణం వ్యవధి ఉన్నదనగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ముందుమంత్రివర్గమంతి రాన అధ్యక్షపెట్టారు. డాక్టర్ జస్ సీతారామరెడ్డిచంద్రమౌళి మున్నగువారు వారివెంట వచ్చారు.

సర్ ఎస్. వి. రామమూర్తిగారు, గవర్నరు ప్రయివేటు సెక్రటరీలు, బ్రౌన్, బ్లాట్ గారలు గవర్నరుకన్న ముందు వచ్చారు. తర్వాత గవర్నరుగారు ప్రవేశించారు.

ప్రమాణస్వీకారం

గవర్నరు సర్ ఆచ్చిబాల్డు వైగారు 2 గం॥లకు మంత్రివర్గ మందిరాన్ని ప్రవేశించారు. శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డిగారు సహచరులను పరిచయమొనర్చగా గవర్నరుగారు 8 గురు మంత్రులతోనూ కరస్పర్శచేశారు. ముందు ఓ. పి. రామస్వామిరెడ్డిగారు గవర్నరుగారు చెప్పగా రాజభక్తిప్రమాణం మంత్రివర్గ రహస్యములనుచెప్పనను ప్రమాణమును తీసుకున్నారు. తర్వాత వరుసగా డా॥ టి. ఎస్. ఎస్. రాజన్, డా॥ పి. సుబ్బరాయన్, భక్తవత్సలం, బెజవాడ గోపాలరెడ్డి, హోలహార్వి సీతారామరెడ్డి, కల్లూరి చంద్రమౌళి, కె. మాధవమీనన్ గారు ప్రమాణం చేశారు.

1. ఓ. పి. రామస్వామిరెడ్డి
ప్రధాని. పబ్లిక్. హిందూమత ధార్మిక సంస్థల బోర్డు. హరిజనాభ్యుదయం.
2. డా. రాజన్
ఆహారం, మోటారు రవాణా, లేబరు.
3. డా. సుబ్బరాయన్
హోం, లీగల్, లా అండ్ ఆర్డరు
4. ఎం. భక్తవత్సలం
పబ్లిక్ వర్క్స్, ప్లానింగ్, రెవిన్యూ
5. బెజవాడ గోపాలరెడ్డి
ఫైనాన్స్, విద్య
6. హోలహార్వి సీతారామరెడ్డి
ఎన్నికలు మద్యనిషేధం పరిశ్రమలు ప్రచారశాఖ
7. కే. చంద్రమౌళి
వ్యవసాయం, పెట్రోలు ఫారెస్టు ఫిషరీలు సహకారం
8 కె మాధవమీనన్
స్థానికసంస్థలు, పబ్లిక్ హెల్తు.

శ్రీ కళా వెంకటరావు, [illegible] రామయ్య, శ్రీ [illegible] రాజు, పురుంబాక శ్రీరాములు, పుట్టా సుబ్బయ్య కాసు బ్రహ్మానందరెడ్డి, లేబూరు సుబ్బరామిరెడ్డి, వద్ది సుబ్బయ్య, మాగంటి సీతారామదాసు, గొట్టిపాటి బ్రహ్మయ్య మున్నగు ప్రముఖులు పత్రిక ప్రతినిధులుగూడా ప్రమాణస్వీకారవేళ మంత్రివర్గ మందిరంలో ఆసీనులై ఉన్నారు.

ప్రభుత్వప్రకటన

గవర్నరు కార్యక్రమ

ఈ క్రింది ప్రకటన చేశారు.

మద్రాసు గవర్నరుగారు నేడు ఉదయం 10½ గంటలకు గవర్నమెంటుహౌస్ గిండీలో ఓమందూరు రామస్వామి రెడ్డిగారికి సందర్శనము ఇచ్చారు. రామస్వామి రెడ్డిగారు మంత్రుల జాబితాను గవర్నరుగారికి సమర్పించగా వారు ఆమోదించారు.

నేడు 1 గంటకు గవర్నరుగారు శ్రీ ప్రకాశంగారి, వారి సహచరుల రాజీనామాలను అంగీకరించారు.

నేడు 2 గంటకు సెక్రటేరియట్‌లో గవర్నరుగారు ఈ క్రింది సభ్యులచే రాజభక్తి ప్రమాణం చేయించారు.

గౌ॥ ఓమందూరు రామస్వామిరెడ్డిగారు, ఎం. భక్తవత్సలం, డా॥ టి. ఎస్. ఎస్. రాజన్, డా॥ పి. సుబ్బరాయన్, బెజవాడ గోపాలరెడ్డి, హెచ్. సీతారామరెడ్డి, కె. చంద్రమౌళి, కె. మాధవమీనన్ గారలు.

గవర్నరు హితవు

ప్రమాణ స్వీకరణానంతరం మద్రాసు గవర్నరుగారు మంత్రుల నుద్దేశించి, ఈ రాష్ట్రంలో స్థిరమైన మంత్రివర్గాన్ని ఈ రాష్ట్రంలోని ప్రజలూ, అన్నిపార్టీలు కోరుకున్నారన్న అగత్యాన్ని అందరూ గుర్తిస్తారని నమ్ముతున్నామన్నారు.

స్థిరమైన మంత్రివర్గంగా ఉంటుందనీ, ప్రజల అచంచలమైన సహకారాన్ని పొందగలుగుతుందనీ ఆశిస్తున్నామన్నారు. మంత్రులు ఉద్యోగకాలాన్ని పూర్తిగా నిర్వహించి, రాష్ట్రానికి ముఖ్యమైన ప్రజల అవసరాలనుతీర్చి సేవచెయ్య గలుగుతారని ఆశిస్తున్నామన్నారు. మంత్రులను వ్యక్తిగతంగానూ సమష్టిగానూగూడా అభినందిస్తూ, ఈ సమయంలో వారిపైనురుతర భారమూ, బాధ్యత ఉన్నదనీ హెచ్చరిస్తున్నామన్నారు. మంత్రుల కార్యమున్నే గొప్పదైనది. 'మనం బాధ్యత అని తాము వాడుచున్నది తమను గూడా ఒక సహచరునిగా భావించుకోవలెననే తెలుసుకున్నామన్నారు. ప్రజల ఆహార వస్త్రసమస్య మున్నగు ప్రధాన కార్యములను నిర్వర్తించవలసి ఉన్నదనీ, తమను సహచరునిగా ఎంచుకొని, తమకు తెలిసివున్న అనుభవాన్ని వినియోగించుకొని ఏవేళ అప్పుడైనా తమదగ్గరకువచ్చి సలహా పొందవచ్చునన్నారు.

మంత్రులందరికీ మంచిజరగాలనీ, వారు తమవిధులను నిర్వర్తించగలరని ఆశిస్తున్నామని గవర్నరుగారు చెప్పిరి.

అనంతరము, గవర్నరూ, మంత్రులూ, తమ స్థానాలు కదలివెళ్ళారు.

అచ్చట చేరిన మిత్రులూ, పత్రికల వారూ వారిని అభినందించారు.

ప్రధాని ఓమందూరు రామస్వామి రెడ్డిగారు ప్రకాశంగారు కూర్చొనే గదిలో ప్రవేశించి ప్రధాని స్థానంలో ఆసీనులయ్యారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కె. భాష్యంగారి గదిలో కూర్చొన్నారు. భక్తవత్సలంగారు యథాప్రకారం స్థానంలో ప్రవేశించారు.

తర్వాత మంత్రులు తీరికగా తమకు నిర్ణయించిన గదుల్లో ప్రవేశిస్తారు.

సభానాయకుల నిర్ణయం

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి అసెంబ్లీలో సభానాయకత్వం ఇస్తామంటే నిరాకరించారట. అందువల్ల వారిస్థానే డా॥ సుబ్బరాయన్‌గారిని అసెంబ్లీ నాయకుడుగా నిర్ణయించారు. కౌన్సిలు సభానాయకునిగా డా॥ రాజన్‌గారిని నిర్ణయించారు.

డా॥ సుబ్బరాయన్‌గారు 6 మాసాలలోపుగా శాసనసభకు ఎన్నుకోబడవలసి ఉంది. ఈలోపున వారు సభ్యునిగా ఉండి, మంత్రిగా వ్యవహరించుటకు భారత ప్రభుత్వపట్ల సంగీకరించియున్నది.

మంత్రివర్గ వ్యవహారము

ఓమందూరు రామస్వామిరెడ్డిగారు మొత్తం 15 స్థానాలు ఉంటేగాని శాసనసభ కాంగ్రెసుపక్షంలోని వివిధవర్గాలను తృప్తిపరచలేమని అభిప్రాయపడుతున్నారు. గాని ఇది పదవులకోసం జరిగిన పోరాటమని స్థానాలు హెచ్చిస్తే ప్రజలు అనుకుంటారనీ, 12 స్థానాలు మించరాదనీ ఆచార్య కృపలానీగారు అన్నందున 12 స్థానాలకే ఒప్పుకొని రాత్రి 12 వేళలో రామస్వామిరెడ్డిగారు ఒక జాబితాను తయారుచేశారట. కాని అయిలో అవినాశలింగంగారిపేరు లేకపోయింది. అవినాశలింగంగారు ఉండాలనిఓమందూరు రెడ్డిగారి అభిప్రాయమట. అందువల్ల ఇవాళ ప్రకటించిన 8 పేర్లు గాక, త్రిపురనేని వెంకట్రావు, వేముల కూర్మయ్య, జేనియల్ థామస్ ఎ. బి. పెట్టిగార్ల వలె మరికొన్ని జాబితాలో ఎ. బి. పెట్టిగారి పేరు తీసివేసినట్లు [illegible] లింగంగారి పేరును [illegible] చేర్చినట్లు తెలుస్తున్నది. ఈ తగవుతో మిగతా మూడు పేర్లుగూడా ఆగిపోయినవి. అయితే ఒకవారంరోజుల్లో పరిస్థితి క